



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 4 జూన్ 2025 పేజీలు 12


దేశ నాశనాన్ని కోరే వారు దేశంలో

## ఉండే హక్కు లేదు

–తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎంపీ, మాజీ ఎమ్మెల్యే




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 3) : భారతదేశంలో ఉంటూ దేశ నాశనాన్ని కోరే వారు దేశంలో ఉండే హక్కు లేదని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసలు తెలుపుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా, మన ఐక్యత చాటడానికి పార్టీలకతీతంగా మంగళవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్‌రత్నం హాజరై మాట్లాడుతూ.... భారతదేశంలో ఉంటూ దేశం నాశనం కోరే వారు ఈ దేశంలో ఉండే హక్కు లేదన్నారు. మన దేశం ఓడిపోతే మోడీ ఓడిపోయినట్టు కాదని, భారతదేశం అంటే మనమందరం ఓడిపోయినట్టే అన్నారు. మన దేశ సైనికుల పోరాట పటిమను కీర్తిస్తూ, తిరంగా జెండాను చేతబట్టుకుని భారతదేశంపై ప్రేమను చాటుతూ ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అనంత్‌రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్, మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షులు మణయ్య, శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, నవాబుపేట్ మండల అధ్యక్షుడు చంద్రకాంత్, చేవెళ్ల సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, వైభవ్‌రెడ్డి, గణేష్, కుంచం శ్రీనివాస్, శర్వలింగం, ఆడెట్ల శ్రీనివాస్, ఇంద్రసేనరెడ్డి, కుమార్‌గౌడ్, ఆశోక్, వెంకట్‌రాంరెడ్డి, కృష్ణగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, జైశంకర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఆరు గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి

- దశల వారీగా ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి
- 236 మంది లబ్ధిదారులకు రూ.2కోట్ల 36లక్షల 27వేల 376 సాయం అందజేత



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్–03 : ఆరు గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని దశల వారిగా ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరుతాయని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలలోని రైతు వేదికలో మంగళవారంకళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిదిగా హాజరై 236 మంది లబ్ధిదారులకు రూ.2,36,27,376 కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఆర్డీఓ తహాశీల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణితో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా 2లో

## రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్,మేజర్ న్యూస్ (జూన్03):** రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.మంగళవారం వికారాబాద్ మండల, మున్సిపల్ పరిధిలోని ఎర్రవల్లి, ఆలంపల్లిలలో మిగతా 3లో

# సీబీఎస్ఈ పేరుతో మోసం..!

- వికారాబాద్‌లో సేంట్ ఆంథోనీ స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్ ఉందంటూ అసత్య ప్రచారం ..? - సీబీఎస్ఈ కరిక్యులం వాడుతున్నామంటూ విద్యార్థుల నుండి అధిక ఫీజ్ లు వసూళ్లు - ఆ స్కూల్‌లో నర్సరీ, ఎల్ కె జి, చిన్నారులకు ఫీజ్ 40 వేల నుండి పై మాటే ..! - సిబిఎస్ ఈ పేరుతో సేంట్ ఆంథోనీ యాజమాన్యం నిలువు దోపిడీ

- ఫీజ్ లను చూసి ఆశ్చర్యానికి గురవుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు




**వికారాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 03):**
విద్య ఒక వ్యాపారం అయ్యింది. విద్య ను అడ్డం పెట్టుకొని కొందరు ప్రయివేట్ యాజమాన్యం కోట్లు సంపాదిస్తున్నారు. పాఠశాలల యాజమాన్యానికి పిల్లల ఫీజ్ ల పై ఉన్నంత శ్రద్ధ వారి చదువుపై చూపించడం లేదు. ప్రతి సంవత్సరం జూన్ వచ్చిందంటే చాలు వికారాబాద్ లోని కొన్ని పాఠశాలలు హంగు హార్భాటాలు చేసి విద్యార్థులకు గాళం వేస్తున్నారు. తమ వద్ద అనేక సౌకర్యాలు ఉన్నాయంటూ విద్యార్థులను అడ్మిషన్ చేసుకొని తల్లిదండులు నుండి వేలకు వేలు ఫీజ్ లు వసూలు చేస్తున్నారు. మిగతా 3లో

## డ్రైనేజీ సమస్య... జర పట్టించుకోండి సార్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 03):జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డులో డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలలుగా డ్రైనేజీ లీకేజీ కారణంగా మురుగు రోడ్డుపై పారి ఎస్సీ కాలనీ ప్రజలు అనేక అవస్థలు పడుతున్నామని, దీంతో అక్కడ నివసిస్తున్న స్థానిక ప్రజలు డ్రైనేజీ మురుగుతో దుర్గంధం వెదజల్లి ముక్కు మూసుకుని ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది అంటున్నారు. మురుగు కారణంగా దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామంటున్నారు. ఈ విషయంపై పలుమార్లు నాయకులకు, అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 16వ వార్డు ప్రధాన రహదారిపై పారుతున్న మురుగుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారని, అలాగే ఎస్సీ కాలనీలో కూడా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని అధికారులను వేడుకుంటున్నారు.

# నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి

**- రైతన్నల కు సూచించిన ప్రోపేసర్ జో తీ అరుణ కుమారి - నాణ్యమైన విత్తనం గ్రామ గ్రామాన అనే కార్యక్రమం**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:4): మండల కేంద్రము లో నీ రైతు వేదిక లో మంగళ వారం నాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఈ రోజు జరుగుచున్న సమావేశం స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ ఆదేశాల మేరకే ఈ సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం హైదరాబాద్ లో నీ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జ్యోతి అరుణకుమారి మాట్లాడుతూ ప్రతి రైతు గమనించాల్సిన విషయం అంద రు విత్తన శుద్ధి చేసి న విత్తనలనే వాడాలని ఆమె తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని రైతుల కు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని సంబంధిత శాఖ అధికారుల ను ఆదేశించారు అని ఆమె తెలిపారు. వరి విత్తన రకం కొత్తగా వచ్చిన ధి అని ఆమె తెలిపారు వరి రకం కే. ఎన్. ఎం అనే పేరుగల రకం కొత్తగా వచ్చి నద్దని అమే తెలిపారు. ఈ రకం కొత్తగా వచ్చి నదనీ ఈ పంట 3. పంటల వరకు సాగు చేసుకోవచ్చని అమే తెలిపారు. స్థానిక మండలవిద్యాశాఖాధికారి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఈ కొత్త రకం వడ్ల ను మూడు పంటలకు అవే విత్తనాలను వడుకోవచ్చునని ఆయన తెలిపారు. రైతులకు ముఖ్యంగా తెలుపడం అంటే పంట మార్పిడి విధానం అలవర్చుకోవాలని ఆయన తెలిపారు. తక్కువ మోతాదులో రసాయనాలు వాడ లని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, తుమ్మల పల్లి అజమ్ పటేల్, బంగారు అంజయ్య, గింజల్ పహాడ్ నర్సింలు, ధీమా రాజేష్, రవి కుమార్. వెంకట్ రాములు, పట్లోల్ల జగన్ మోహన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కేపల్లిలోని ప్రభుత్వ భూములను పరిశీలించిన హెచ్ఎండీఏ కమిషనర్, జిల్లా కలెక్టర్

- గోవులకున్న ప్రాధాన్యత రైతులకు లేదా కలెక్టర్ ను ప్రశ్నించిన భూ నిర్వాసితులు.......
- గోశాలకు కేటాయించిన భూముల్లో భూములు కోల్పోతుంది దళితులు బీసీలు మాత్రమే...
- మాకు న్యాయం చేయండి సార్ . మా బ్రతుకంతా ఈ భూములతోనే...... ఎన్కేపల్లి గ్రామస్తులు

మొయినాబాద్ మేజర్ న్యూస్( జూన్ 3) నగర శివారు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్కేపల్లిలోని సర్వే నంబర్ 180లోని ప్రభుత్వ భూమిని హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా గోశాలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబందించిన పూర్తి ప్రణాళిక, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్రెడ్డి గతంలో ఆదేశిలిచ్చిన సంగతి తెలిసిందే ఇందులో బాగంగానే మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని ఎన్కేపల్లిలోని సర్వే నంబర్ 180లోని ప్రభుత్వ భూమిని వారు పరిశీలించారు. ప్రభుత్వం చేసే ఏ పని అయినా ప్రాంత అభివృద్ధి కోసమేనని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న భూములను పట్టాలుగా ఇచ్చే చట్టం ఎక్కడ లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమిలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించినప్పుడు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఎన్కేపల్లిలోని 180లోని భూమి ప్రభుత్వ భూమిగా తమ రికార్డుల్లో ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి పనుల ద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్తో ఎన్కేపల్లి గ్రామానికి చెందిన దళితులు పలు వివరాలను తెలిపారు.



ఎన్నో ఏళ్ల నుంచి వ్యవసాయం చేసుకుంటున్న భూములను ప్రభుత్వం ఇలా లాక్కోడంతో తమ జీవితాలు అస్తవ్యస్తమవుతాయని పేర్కోనగా మీ అవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని కలెక్టర్ వారికి హామినిచ్చారు. బుధవారం మధ్యాహ్నం 3గంటలకు మొయినాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో పూర్తి వివరాలను లిఖిత పూర్వకంగా వెల్లడించాలని ఎన్కేపల్లి గ్రామస్థులకు కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. కలెక్టర్ వెంట చేవెళ్ల ఆర్టీఓ చంద్రకళ, తహసీల్దార్ గౌతంకుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## షాబాద్ మండల కేంద్రంలో భూ భారతి ప్రారంభించిన ఎమ్మెల్యే



షాబాద్ మేజర్ న్యూస్ ( జూన్ 03 ) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పథకంలో భాగంగా రెవెన్యూ సదస్సుల సందర్భంగా షాబాద్ మండలంలోని పోలారం, మరియు బొబ్బిలిగామ, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు స్థానిక తాసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య , రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ శ్రీ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవ రెడ్డి , మాజీ ఎంపీటీసీ సభ్యులు అశోక్, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి , రవీందర్ నాయక్, మహేందర్ గౌడ్, బోకుల లింగం, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి , కిషోర్ నాయక్, శేఖర్, సుభాష్ రెడ్డి ,రఫిక్ , మల్లేష్, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, నారాయణ రెడ్డి, సూర్య, దయాకర్, అంజయ్య, గౌరీశ్వర్, మాధవ రెడ్డి ఆయా గ్రామ రైతులు మరియు రెవెన్యూ అధికారులు పాల్గొనడం జరిగింది.

## పారిశుధ్య పనులు చేపట్టేలా అధికారులు చొరవచూపాలి

**–అవురుపల్లి బిజెపి బూత్కమిటి అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్**



మాడ్గుల, మేజర్న్యూస్ (జూన్ 03): మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామపంచాయతిలో గత పదిరోజులుగా పారిశుధ్య సమస్యలతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నట్లు బిజెపి అవురుపల్లి బూత్కమిటి అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్ తెలిపారు. పారిశుధ్య సిబ్బంది నిత్యం పనులు చేపడుతున్నప్పటికి ప్రజలు తమ ఇండ్లనుండి చెత్తను పారబోసేందుకు వీలుగా ఏర్పాటుచేసిన వాహనం గత పదిరోజులుగా నడుపకపోవడంతో ప్రజలు చెత్తను ఎక్కడ పారబోయాలో తెలియక అవస్థలు పడుతున్నారని, చెత్తను తరలించే వాహనం గురించి స్థానిక పంచాయతి కార్యదర్శిని అడిగితే వాహనానికి డిజిల్ ఖర్చులకు నిధులు లేక నడుపడం లేదని, ఇప్పటికే గ్రామ సమస్యలకు సొంత నిధులు వెచ్చించడం జరిగిందని బదులిస్తున్నట్లు గౌని నర్సింహ్మాగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు అవురుపల్లిలో నెలకొన్న పారిశుధ్య ఇబ్బందులను మంగళవారం ఆయన మేజర్న్యూస్తో వివరిస్తూ మండల , జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అవురుపల్లిలో చెత్తను తరలించే వాహనాన్ని పునరుద్ధరించేలా చూడాలని నర్సింహ్మాగౌడ్ కోరారు.

## ఆరు గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి



**మొదటిపేజీ తరువాయి...** పెండింగ్లో ఉన్న చెక్కులను సైతం త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, రేషన్ కార్డులు, ఫించన్లు, ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగిందన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం రాష్ట్రంలో 9 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. అప్పులు తీర్చుకుంటూ తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాల్సిన భాద్యత తమ ప్రభుత్వం పై ఉందన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు నిరుపేద తల్లిదండ్రులకు ఎంతో భరోసా అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందుతుందన్నారు. రాజీవ్ యువవికాస్ ద్వారా పేద యువతకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నాడన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఆసరా ఫించన్లు దశల వారిగా అందజేస్తామన్నారు. సీఎం రేవంత్తోనే పేద ప్రజల అభ్యున్నతి సాధ్యం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కిందిస్థాయి నుంచి ఎవరి ప్రోత్భలం లేకుండా కష్టపడి పైకి వచ్చాడు కాబట్టి అన్ని వర్గాల కష్టాలు తాను స్వయంగా చూశాడన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, మాజీ ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బింగి దేవదాస్ గౌడ్, పెద్దఅంబర్పేట మున్సిపాలిటీ మాజీ ఛైర్ పర్సన్ పండుగుల జయశ్రీరాజు, మాజీ వైస్ ఛైర్ పర్సన్ చామ సంపూర్ణవిజయాశేఖర్రెడ్డి, హయత్నగర్ సహకారం సంఘం చైర్మన్ చామ కృష్ణా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, పలు గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు వివిద శాఖల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించననడం అవాస్తవం

**బీజేపీ నాయకులు కందాల బలదేవ్ రెడ్డి**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 03) : దళితులను కులం పేరుతో దూశించానని తనపై ఆరోపణలు చేయడం అవాస్తవం అని బీజేపీ సీనియర్ నాయకులు కందాల బలదేవ్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధి, కోహెడలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రెవిన్యూ పరిధి కోహెడ సర్వే నెంబర్ 956 లో తనకు చెందిన 120 గజాల ఓపెన్ ప్లాట్ ఉండటంతోనే అక్కడ ఉన్న ప్లాట్ల యాజమాన్యులు తనకు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పదవిని ఇవ్వడం జరిగిందన్నారు. గత 30 సంవత్సరాలనుండి నుండి గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికి తాను ఎవరి హక్కులకు భంగం కలిగించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై ఉద్దేశ్య పూర్వకంగా పిర్యాదు చేయడం తగదని అక్కడున్న ప్లాట్ల యాజమాన్యులకు, రైతులకు జరుగుతున్న వివాదంలో తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన కలిగి వుండాలి

**శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్తు**



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 03) : శంషాబాద్ మండలం, ముచ్చింతల్ జూకల్ గ్రామం లో ఎమ్మార్వో రవిందర్ దత్తు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్వో మాట్లాడుతూ... ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం మండలంలో అన్ని గ్రామాల్లో వారం రోజుల పాటు జరుగనున్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమం లో రైతులు నర్కుడ ఎంపీటీసీ అశోక్, జొన్నడ రఘు, బిర్ల కృష్ణయ్య, కొత్త రాకేష్, పాండు యాదవ్,అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ పేరుతో మోసం..!

మొదటిపేజీ తరువాయి... వికారాబాద్‌లో ఈ మధ్య కొత్త మోసానికి తెరలేపారు. వికారాబాద్ పట్టణంలో పలు పాఠశాలల యాజమాన్యం తమ వద్ద సీబీఎస్ఈ సిలబస్ చెబుతామంటూ ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండులా వద్ద అధిక మొత్తం లో ఫీజ్ లు వసూళ్లు చేస్తున్నారు. వీరు చెప్పే మాటలకూ కొందరు అమాయక తల్లిదండులు ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం ఎంత చెబితే అంత చెల్లిస్తున్నారు. విద్య పై అవగాహనా ఉన్న కొందరు సి బి ఎస్ సి సిలబస్ ఉందా అని ప్రశ్నిస్తే ... సి బి ఎస్ ఈ అనుమతి లేదు కానీ సిబిఎస్ ఈ స్టాండర్డ్ (కరిక్యులం ) వాడుతామని సమాధానం ఇస్తున్నారు. కానీ ఇలా చెప్పడం కూడా నిబంధనలకు విరుద్ధం.

ఏ బోర్డు నుండి అనుమతులు ఉంటే ఆ బోర్డు అనుమతి ఉండనే చెప్పుకోవాలి తప్పా సిబిఎస్ ఈ బోర్డు నుండి అనుమతి లేకపోయినా ఆ బోర్డు సిలబస్ చెబుతామంటూ అసత్య ప్రచారం చేసుకోవడంపై పలువురు మండిపడుతున్నారు. ఈ దొడ్డి దారిలో వికారాబాద్‌లోని పలు పాఠశాలలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా వికారాబాద్ పట్టణంలోని సేంట్ ఆంథోనీ స్కూల్‌లో ఈ వ్యవహారం జోరుగా కొనసాగుతుంది. ఈ పాఠశాలకు అడ్మిషన్ కి వెళ్లిన విద్యార్థుల తల్లిదండులకు రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న సేంట్ ఆంథోనీ పాఠశాలలో అయితే నర్సరీ, ఎల్‌కెజికి అయితే 40 వేలు పైనే.. ఒకవేళ బస్టాండ్ దగ్గర ఉన్న ఎస్ టి ఆంథోనీ హై స్కూల్ లో అయితే నర్సరీ , ఎల్ కెజికి 20 వేలు అని చెబుతున్నారు. ఈ స్కూల్‌కి ఆ స్కూలౌ వ్యత్యాసం ఏంటి అని ఎవ్వైరైన ప్రశ్నించగా రైల్వే స్టేషన్ రోడ్ లో ఉన్న సేంట్ ఆంథోనీ స్కూల్ లో సి బి ఎస్ ఈ సిలబస్ చెబుతామంటూ అందుకే ఆ స్కూల్ లో ఫీజ్ కూడా ఎక్కువ ఉంటుందని స్వయంగా పాఠశాల యాజమాన్యం చెబుతున్నారు.

ఈ విషయమై పాఠశాల నిర్వాహకురాలిని వివరణ అడుగగా తమ వద్ద సిబిఎస్ ఈ బోర్డు నుండి ఎలాంటి అనుమతి లేదు కానీ అలంటి స్టాండర్డ్ విద్యను అందిస్తామని సమాధానం ఇవ్వడం గమనార్హం. ఏది ఏమైనా ఇలాంటి అసత్యపు ప్రచారం చేస్తూ విద్యను వ్యాపారంగా చేసి తల్లిదండులను నిలువునా దోపిడీ చేస్తున్న ప్రయివేట్ పాఠశాలల నిర్వహకులపై సంబంధిత అధికారులు, జిల్లా విద్యాధికారి తగు చర్యలు తీలుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

### ఎమ్మార్వో, డిటి వెల్లడి

**మోమిన్ పేట్,మేజర్ న్యూస్( జూన్ 03 ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతిరెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మండల తహసీల్దార్ రవీందర్,డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మేకవనంపల్లి, రాళ్లగుడుపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుల ద్వారా ఆయా గ్రామాల్లో రైతులకు పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించడం కోసం సదస్సులో వినతి పత్రాలను సమర్పించారు. రైతులు విరాసత్, సాదా బైనమా, పాసుబుక్కులో తప్పులు ఉన్న, కబ్జాలో ఉండి పాసుబుక్కులు రానివారు, సర్వే సర్వే నంబర్లు తప్పులు, భూమి ఎక్కువ తక్కువ



విస్తీర్ణం, ఒకరి భూమి మరొకరికి పాసుబుక్కులో నమోదు కావడం వంటి సమస్యలు ఉన్నవారు సదస్సులో ఫిర్యాదు చేస్తే ఆ రైతుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాళ్లగుడి పల్లి గ్రామంలో 57 ఫిర్యాదు లు, అలాగే మేక వనంపల్లి,48 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, ఆర్ ఐ గోవర్ధన్ , ఆర్ ఐ సరిత, జూనియర్ అసిస్టెంట్లు, అలవేలు, మౌనిక, మహేష్ గౌడ్, సునీత, మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు రైతులు గ్రామ కార్యదర్శులు సుగుణ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా

# పాడి పశువులను విక్రయిస్తే సహించేది లేదు

### బీజేపీ మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 03):** అనుమతులు లేకుండా పాడి పశువులను మాంసం విక్రయదారులకు విక్రయిస్తే సహించేదిలేదని కుల్కచర్ల మండల బీజేపీ మండల పార్టీ అద్యక్షులు జి. వెంకటయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రం నుండి నారయణ పేట జిల్లా కొత్తపల్లి గ్రామం వైపు కోడేలు, ఎద్దులను తీసుకువెళ్తున్న డీసీఎం మరియు బొలేరో వాహనాలను అడ్డుకున్నారు. బక్రీద్ పండగ నేపథ్యంలో పాడిపశువులను ఎందుకు విక్రయిస్తున్నారని సంబంధిత వ్యక్తులను నిలదీయగా సర్దార్ నగర్ పశువుల సంత నిలిపివేసిన నిమిత్తం తిరిగి తమ గ్రామాలకు పశువులను తీసుకువెల్తున్నామని వారు సమాదానం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న ఎస్ఐ రమేష్ నిందితుల వద్ద ఎడ్ల చిట్టీలు ఉండటంతో నిషేదిత సమయంలో పశువులను విక్రయించడానికి తీసుకవెళ్లరాదని పేర్కొన్నారు. ఆవులను విక్రయిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులు ఉన్నారు.



# జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్, 3):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రతీ ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం జూన్ 5న జరగనున్న దినోత్సవానికి సంబంధించి ప్రచార పోస్టర్‌ను మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ పోస్టర్‌ను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మేడ్చల్ జిల్లా శాఖ రూపొందించింది. కార్యక్రమంలో డీఆర్వో జేవల్సీ హరిప్రియ, కలెక్టరేట్ ఏవో



రామ్మోహన్, సహాయ పర్యావరణ శాస్త్రవేత్త జి.లింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ – "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్నచిన్న చర్యలతోనే మన భవిష్యత్తును రక్షించ వచ్చు. ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రజల భాగస్వామ్యంతో పర్యావరణంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు.

## రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను

# సద్వినియం చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు కావాల్సిన సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. సాదా బైనామా, పిఓపి, భూ విస్తీర్ణం లో మార్పులు, చేర్పులు, పాసు పుస్తకాల అందజేత తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల నమోదు రిజిస్టర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెండ్లిమడుగు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారు ఇండ్ల నిర్మాణాలు చేపట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి చెల్లింపులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని

# నేడు మండల కేంద్రంలో రక్తదాన శిబిరం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్



మోమిన్ పెట్, మేజర్ న్యూస్( జూన్ 03): తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు( బుధవారం) నాడు ఉదయం 9 గంటలకు రక్తదాన కార్యక్రమం, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం, నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్ తెలిపారు. అనంతరం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కేక్ కటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి వికారాబాద్‌లోని క్యాంపు ఆఫీసుకు వెళ్లడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డైరెక్టర్‌లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులుమాజీ ఎంపిటి సిలు మండల పరిధిలోని ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

### ఎమ్మెల్యే ఆదేశాలతో జెడ్పి హై స్కూల్‌లో ఉన్న

## గుండ్ల తొలగింపుకు పంచాయత్ రాజ్ ఈఈ పరిశీలన

- అతి త్వరలో తొలగిస్తాం
- పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి



జెడ్పి హైస్కూల్ ఆట స్థలాన్ని పరిశీలిస్తున్న
పంచాయతీరాజ్ ఈ ఈ సత్యనారాయణ రెడ్డి

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 3:-** తాండూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంగోల్ ఆటస్థలంలో అతిపెద్ద గుండ్లు ఉండడంతో విద్యార్థులకు ఆట పోటీలో నిర్వహించడానికి ఇబ్బం దికరంగా మారడంతో కాంగ్రెస్ యువ నాయకులు గౌడీ రాము యాదవ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లగా తక్షణమే పంచాయతీరాజ్ ఈ ఈ ఆదేశిం చగా మంగళవారం పంచాయతీరాజ్ ఈ ఈ సత్యనారాయణ రెడ్డి చెంగోల్ లోని ప్రభుత్వ పాఠశాల పాఠశాలన్ని పరిశీలించారు విద్యార్థులకు ఆడుకోవడానికి స్థలం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తించడం జరిగిందని త్వరలోనే ఈ గుండ్లను తొలగించి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు వీరి తోపాటు పంచాయతీరాజ్ డి ఈ నాగభూషణం పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక పంట దిగుబడి

**▶▶ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ విద్యా సాగర్ ▶▶ 72 మంది రైతులకు సీడ్ విత్తన కిట్‌లు అందజేత**




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 03) నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడితో రైతులు అత్యధిక లాభాలు పొందవచ్చని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ విద్యాసాగర్ తెలిపారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎర్పాటు చేసిన వ్యవసాయదారులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ... తెలంగాణలోని ప్రతి రెవెన్యూ గ్రామానికి నాణ్యమైన విత్తనాలు అందించే భాధ్యత గాయునీవ్సటీ తీసుకుందని అన్నారు. ఇందులో భాగంగా వరి, మొక్కజొన్న, నువ్వులు,పప్పు దినుసులు ఫౌండేషన్ విత్తనాలను ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు అభ్యుదయ రైతులకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీని ద్వారా ఉత్పత్తి చేసిన విత్తనాలను తమ మండ లంలోని ఇతర రైతులకు ఇవ్వడంతో రైతులు లాభ పడుతారని తెలిపారు.ఈ మేరకు మండలంలోని 72 మంది రైతులకు ఈ ఫౌండేషన్ కిట్‌లకు అందించనున్నారు. వచ్చే సంవత్సరం మొత్తం రైతులకు దాదాపు 3 వేల ఎకరాలకు పైగా విత్తనాన్ని మండలంలోని రైతులకు అందించ వచ్చని తెలిపారు.కేఎన్‌ఎం 1638 రకం 120 నుంచి 130 రోజుల కాలపరిమితా గల పంట ఎకరాలకు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి ఇస్తుందని, కావున రైతులు ఇలాంటి పంటల ద్వారా రైతులకు ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది అన్నారు అభ్యుదయ రైతులు ఇట్టి ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకుకోవాలని, రైతులు వ్యవసాయ యూనివర్సిటి రాజేంద్రనగర్ క్యాంపస్ నందు విత్తనాలు కొనడానికి సౌలభ్యంగా ఉంటుంద న్నారు. మండల వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ ... మంచి నాణ్యత గల కెఎన్‌ఎం 1698 రకము పౌండేషన్ సీడ్ 72 మంది రైతులకు ఇవ్వడం జరుతుందని అన్నారు. రైతులు ఉత్తమ నాణ్యత గల విత్తనాలను ఉత్పత్తి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విత్తరణ అధికారులు ఎల్.రాజు, సీహెచ్ జగదీశ్వర చారీ,జె.శ్రీహరి, రాఘువేంద్ర చారీ,నర్మద పాటిల్, సైముద్దిన్ రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలి

**▶▶ తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ ▶▶ చీదేడ్, తిప్పాయిగూడ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు**

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 03) : భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలి తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని చీదేడ్, తిప్పాయిగూడ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ..భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డులలో తప్పులు, అర్హత ఉండి రెవెన్యూ రికార్డులో పేరు నమోదు లేకపోయినా, ఇతర సమస్యలు ఉన్నా ఈ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

★ భూ సమస్యలను త్వరిగతిన పరిష్కరించాలి :

★ సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి వస్తున్న భూ సమస్యలను త్వరిగతిన పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి రావుల జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చీదేడ్, తిప్పాయిగూడ గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా కమిటీ సభ్యులు శ్యాంసుందర్, మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, నాయకులు దేవరకొండ నర్సింహ, కర్నాటి వెంకయ్య, తోడే సత్తయ్య, మల్ల వెంకటేష్, బుర్రి సుధాకర్, యాదీశ్వర్, ఐలయ్య, భిక్షపతి, జంగయ్య, తెలకపల్లి రామకృష్ణ, రవి, చింతకాయల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రెవెన్యూ సదస్సులకు 17 దరఖాస్తులు

**▶▶ సుద్ధపల్లిలో వివిధ భూసమస్యలకు సంబంధించి 6, గిరికొత్తపల్లిలో 11 దరకాస్తులు ▶▶ క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం దరకాస్తులన్నింటికి సత్వర పరిష్కారం చూపుతాం ▶▶ వివరాలు వెల్లడించిన తహసీల్దార్ వినయ్‌సాగర్, నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్‌లు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 03): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి ఆర్ఓఆర్ చట్టం ద్వారా రైతుల భూసమస్యలన్నింటికి సత్వర పరిష్కారం లభిస్తుందని మాడ్గుల తహసీల్ధార్ వినయ్‌సాగర్, నాయబ్ తహసీల్ధార్ రాజశేఖర్‌లు తెలిపారు. రైతుసమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 11వరకు కొనసాగే భూభారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మంగళవారం మాడ్గుల మండలం సుద్ధపల్లి, గిరికొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన సదస్సులకు రైతుల నుండి మొత్తంగా 17 దరకాస్తులు అందినట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా సుద్ధపల్లిలో 6 దరకాస్తులు అందగా వాటిలో ఒకటి సర్వే నెంబర్ మిస్సింగ్, రెండు డిజిటల్ సంతకం పెండింగ్‌తో మరో రెండు పేర్ల సవరణకు సంబంధించిన దరకాస్తులు కాగా మరొకటి సక్సెషన్‌కు సంబంధించిన దరకాస్తు రైతుల నుండి అందినట్లు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని గిరికొత్తపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 11 దరకాస్తులు రాగా అందులో 7 దరకాస్తులు సర్వే నెంబర్ మిస్సింగ్‌కు సంబంధించినవి, 3 దరకాస్తులు విస్థీర్ణం సవర ణకు సంబంధించినవి కాగా ఒక దరకాస్తు సక్సెషన్‌కు సంబంధించిన దరకాస్తు అందినట్లు తహసీల్దార్ వినయ్‌సాగర్, నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్‌లు వివరించారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బందితో పాటు పోలీసు ఉద్యోగులు, ఆయా గ్రామాల రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నట్లు వారు వివరించారు.



## చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎ. శ్రీనివాస్

### స్లాట్ బుకింగ్ సేవలను సద్వియోగం చేసుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 3) : చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్‌గా ఎ. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. మహబూబు నగర్ అడిట్ విభాగం నుంచి చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్‌గా ప్రమోషన్‌పై వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్లాట్లు క్రయ విక్రయాలు చేసే వారు కొత్త స్లాట్ బుకింగ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్లాట్లు కొనుగోలు చేసే వ్యాపారులు ఒకరోజు ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పారు. స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ పక్రియ మరింత సులభమవుతుందని తెలిపారు.

## అమ్మవారి కరుణకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

### మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 03): అమ్మవారి కరుణకటాక్షాలతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మండలంలోని మీర్‌ఖాన్‌పేట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో నంది వనపర్తి మాజీ సర్పంచ్ బిలకంటి శేఖర్‌రెడ్డి, నరసింహరెడ్డి, ప్రవీణ్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథులకు ఆలయ పెద్దలు, మాజీ సర్పంచ్ అనుసూయ సాయిలు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్3): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రెవిన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ అర్బన్‌ఫైనాన్స్ ఆండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని నందుపల్లి గ్రామంలో రెవిన్యూ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడుతూ...రెవిన్యూ సంబంధిత భూసమస్యల పై దరఖాస్తూలు స్వీకరించి వీలైనంతవరకు అక్కడిక్కడే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్ధార్ నవత ఆర్ఐ స్వర్ణకుమారి,సినియర్ ఆసిస్టెంట్ నరేందర్,జూనియర్ అసిస్టెంట్ కల్పన,వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శిలు,నాయకులు ఆవుల యాదయ్య,దశరథ,దయాకర్,దావీద్,నవీన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ వీర్ వ్యాయామశాల త్వరగా పూర్తి చేయాలి..



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 3): మణికొండ మున్సిపాలిటీలోని పుప్పాలగూడలో 18వ వార్డులో రెండు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నటువంటి భారత్ వీర్ వ్యాయామశాల నూతన భవన నిర్మాణా పనులను స్థానిక మాజీ కౌన్సిలర్ పురుషోత్తం పనులను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, నిర్వాహక అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామంలో ఆర్జీలు అందచేస్తున్న రైతులు

- పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ప్రసాద్, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్లు
- బుద్దారంలో 9 గంటలకు – అడ్కిచెర్లలో 10 గంటలకు సదస్సులు ప్రారంభం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 03):** రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మొదటి రోజు పెద్దేముల్ మండల బుద్దారం, అడ్కిచెర్ల గ్రామాలల్లో తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, డిప్యూటి తహసీల్ధార్ శ్రీనివాస్లు వారి బృదంచే రెవెన్యూ సదస్సులు ప్రారంభం చేశారు. ఉదయం 9 గటంల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ సదస్సులు జరుగాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నట్లు సమాచారం . కాగ బుద్దారం గ్రామంలో ఉదయం 9 గంటలకు ప్రారంభం కాగ, అడ్కిచెర్ల గ్రామంలో 10 గంటలకు సదస్సు ప్రారంభం అయినట్లు గ్రామ ప్రజలు తెలియచేశారు. దీంతో మొదటి రోజే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెవెన్యూ సదస్సులకు సమయపాలన పోంతన లేకుండా పోయిందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. అడ్కిచెర్ల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో మొత్తం 21 ఆర్జీలు వచ్చాయని , అందులో సక్షేషన్ –8 , పీఓటీ పరంపోగు –9,ల్యాండ్ ప్రొబేటెడ్ (పీఓబీ)– 1, పట్టా పాస్బుక్ డాటా కోసం 4 వచ్చాయని, బుద్దారం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తొమ్మిది. అందుల్లో పీఓబీ –4 , పెండింగ్ సక్షేషన్ –4 , డీఎస్ పెండింగ్ –2 , సర్వే నెంబర్ మిస్సింగ్ –1 మొత్తం రెండు గ్రామాలల్లో 30 ఆర్జీలు వచ్చినట్లు తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, డిప్యూటి తహసీల్ధార్ శ్రీనివాస్సులు తెలియచేశారు. కాగ ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులల్లో ప్రభుత్వం దరఖాస్తు ఫారాలను ఉచితంగా ఇవ్వాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.పలు గ్రామాలల్లో జీరాక్స్ సెంటర్లు లేక ఇబ్బందులు తప్పటం లేదని అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ , సీనియర్ అసిస్టేంట్, జూనియర్ అసిసేంట్, రికార్డు సెక్షన్తో పాటు పలువురు సిబ్బంది పాల్గోన్నారు.



పెద్దేముల్ మండల బుద్దారం రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులకు ఆర్జీలు అందచేస్తున్న రైతులు

# 9న జిల్లాలో దివ్యాంగుల కోసం శిబిరాల ఏర్పాటు...

**జిల్లా సంక్షేమ అధికారి జయసుధ**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 03):**దివ్యాంగులు కోసం జూన్ 9న (సోమవారం) శిబిరాన్ని బాలికల ఉన్నత పాఠశాల, కోడంగల్, వికారాబాద్ జిల్లా యందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి జయసుధ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం ఏడిఐపి పథకం కింద గుర్తించబడి అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయాలు, ఉపకరణాలను అందించడం కోసం వికారాబాద్ జిల్లాలో భారత ప్రభుత్వ ఏడిఐపి పథకం కింద దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రైసైకిల్స్, హ్యాండ్ ప్రొపెల్డ్ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ వంటి సహాయక పరికరాలను సూచించడానికి ఒక్క రోజు శిభిరాన్ని నిర్వహించడం జరగుతుందని ఆమె తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు వైకల్య ధృవీకరణ



పత్రం (అన్ని సహాయ & ఉపకరణాలకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరి). అదేవిధంగా సంబంధిత దివ్యాంగ లబ్ధిదారుడు లేదా వారి సంరక్షకుల అన్ని వనరుల నుండి నెలవారీ ఆదాయం రూ. 22,500/– లేదా అంతకంటే తక్కువ ఉన్నట్లు చూపించే ఆదాయ రుజువు కాపీ (ప్రభుత్వ అధికారికంగా లేదా సర్పంచ్, మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ లేదా బిపిఎల్ రేషన్ కార్డ్ లేదా దివ్యాంగ పెన్షన్ రుజువు ద్వారా జారీ చేయబడింది), దివ్యాంగ జన ఆధార్ కార్డు కాపీ, యుడిఐడి (ప్రత్యేక వైకల్య గుర్తింపు) కార్డుతో శిబిరానికి హాజరు కావాల్సిందిగా ఆమె తెలిపారు. ఏదేని సమాచారం నిమిత్తం ఫోన్ నెంబర్. 824 756 6442 ను సంప్రదించవలసినదిగా ఆమె ప్రకటనలో తెలిపారు.

# సహాయం చేయడంలో మర్పల్లి నయకులు ముందంజా

మర్పల్లి మేజర్న్యూస్( జూన్06)ఎంత ఎంపాదిస్తే ఏమున్నది తను సంపాదించిన దానిలో కనీసం ఓ వంతైనా సహాయం చేస్తే పున్యం,ఆత్మ సంతృప్తి మరే దానిలో లేదనేది సత్యం స్నానం చేస్తే,శరీర శుద్ధి మాత్రమే ఉంటుందంటా కాని దానం చేస్తే ఆత్మశుద్ధి జరుగుతుందనేది సత్యం సహాయం చేయడంలో మర్పల్లి నాయకులు ముందండడం మర్పల్లి వాసులకు ఎంతో సంతోషించ దగ్గ విషయమనీ కొందరు మండల నాయకులు కొనియాడుతున్నారు.మండలంలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన సనగారి కొండల్రెడ్డి గత 10 సంవత్సరాలుగా మండబలంలో ఏ గ్రామానికి చెంది వ్యక్తి పేద వాడు మరణిస్తే తనకు తెలియగానే అంతిమ సంవస్కారాలకు తన వంతుగా 5000 రూపాయలు తన యస్.కే.ఆర్ ట్రస్తు పేరుతో సహాయయం అందిస్తూన్నారు.ఇక మర్పల్లి గ్రామ నివాసి మాజీ మార్కేట్కమిటి అధ్యక్షడు మదుగు రామేశ్వర్ తన వంతుగా ఆదుకోవడంలో మందుంటున్నారు.గత 4 సంవత్సరాల క్త్రిం శాపూర్ తండాకు చెందిన పేద గిరిజన మహిళ వాగుతో కొట్టుకు పోయి మరణించగా తనకున్న 4 పేద ఆడ బిడ్డలు ఆనాదలు కావడంతో వాకి 1.50 రూయాల నగదును అందిందించివారి కుటుంబానికి అండగా నిలిచాడు.ఇక గ్రామంలో మర్పల్లి చుట్టూరా ఎవ్వరు మరణించినా వారి అంతిమ సంస్కారాలకు తన వంతుగా 5000 వేలు అందిస్తూన్నాడు ఇకరావులపల్లి గ్రామానికి చెందిన బిఆర్యస్ మండల పార్టీ అధ్య క్షుడు తన వంతుగా ఏగ్రామంలో మరణించినా తన వంతుగా 5000 అంతిమ సంస్కారాలకు తన పార్టీకార్యకర్తలచ చేత అందిస్తూన్నాడు .ఇకమంగళవారం మండలంలోని



మృతురాలి కుటుంబాని ఆర్థిక సహాం చేస్తున్న మదూకర్

బూచన్పల్లి గ్రామానికి చెందినబిల్లిపూరం సుగుణమ్మ అకస్మికంగా మరణించడంతో వారి కుటుంబనికి మండల యూత్ అధ్యక్షుడు బి.మదూకర్ చేతుల మీదుగా శ్రీకాంత్రెడ్డి 5000 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలోనాయకుల యాదగిరి, బక్కారెడ్డి,రషీ, ,రాజు, రారెడ్డి, శివరాజ్, దేవరాజ్, ఆకాశ్,చిన్నాలక్షణ్, అశోక్, ఖలీల్, హోహన్ తదితరులు పాల్గోన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ట్రెజరరీ ఆఫీస్ కోఆర్డినేటర్ దిలీప్ కుమార్



వికారాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 02 ): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖలలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు, సిబ్బందికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పెరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ మేరకు జిల్లా ట్రెజరరీ ఆఫీస్ కోఆర్డినేటర్ దిలీప్ కుమార్ కు పెరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రశంసా పత్రం అందచేశారు. ఆదేవిందంగా దిలీప్ కుమార్ ను స్పీకర్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ అభినందించారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 3): భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ తాసిల్దార్ బీ.విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కొడంగల్ మండలంలోని అంగడి రాయచూర్, అన్నారం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో 17 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీబి ముక్త అభియాన్పై అవగాహన సదస్సు



**దోమ మేజర్ న్యూస్ (జూన్ 03 :** దోమ మండల పరిధిలోని ఐనాపూర్ సబ్ సెంటర్లో 100 రోజుల పాటు టిబి ముక్తాభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి రక్తపోటు హెచ్ఐవి ధూమపానము మధుమేహము తదుపరి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అవసరమైన వారికి ఎక్రే పరీక్షకు 20 మందిని వికారాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపించి పరీక్షలు అవసరమైన వారికి చేయిండం జరుగుతుందనారు. 15 రోజుల పైబడిన వారికి దగ్గు ఛాతిలో నొప్పి జ్వరము బరువు తగ్గుట ఆయాసము ఉన్నవారు కచ్చితంగా తెమడ పరీక్ష చేయించుకోవాలి అని పౌష్టికాహారం కొరకు ప్రతి టిబి పేషెంటుకు 1000 రూపాయలు ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడును అని వీరికి 6 నెలలు మందులు ఉచితంగా అందించి అదేవిధంగా హెచ్ఐవి తో ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమము 100 రోజులు టిబి అవగాహన కల్పించడం సర్వే చేయించి పేషెంట్స్ ను గుర్తించడం వారికి మందులు సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత,మెడికల్ ఆఫీసర్ సిహెచ్ఓ విజయలక్ష్మి, ఎచ్ఈఓ ప్రభూలింగం, హెల్త్ సూపర్వైజర్ నిర్మల, ఎస్టిఎల్ఎస్ నవీన్ గౌడ్, ఎస్టి ఎస్ గోపా ల్,టిబి హెల్త్ విజిటర్ రాజు నాయక్, కవిత ఏఎన్ఎం ఆశలు ప్రజలు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా లక్ష్మివెంకటేశ్వరస్వామి దోపోత్సవం -ముగిసిన బ్రహ్మోత్సవాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 3) ః చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో శ్రీ దశావతార సహిత శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు, రాజగోపుర కలశ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు బలిహహరణం, ప్రత్యేక అర్చలనలు, పుష్పాభిషేకం, లక్ష్మి వెంకటేశ్వరస్వామి వారి దోపోత్సవం సోమవారం రాత్రి కన్నుల పండువగా జరిగాయి. లక్ష్మివెంకటేశ్వరస్వామిని దేవాలయం ప్రాంగణం నుంచి స్వామి వారి మండపం వరకు డప్పుల వాయిద్యాలతో ఊరెగింపు అంగరంగవైభవంగా నిర్వహించారు. చెంచుల ఆటపాటలతో అలివేలు మంగమ్మ అభరణలను స్వామివారు దోచుకున్నారు. లక్ష్మివెంకటేశ్వరస్వామి దోపోత్సవాన్ని తిలకించేందుకు మండలంలోని నలుమూల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ



కార్యక్రమంలో పూజారులు నడదూర్ వెంకటరాఘవన్, వెంకట నాదాచార్యులు శేషాద్రి, వేణుమాదవన్, రాజగోపాల్, మాజీ సర్పంచ్ అనూషసత్తయ్యగౌడ్, రాములుగౌడ్, ఆలయ చైర్మెన్ రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, చంద్రయ్యగౌడ్, సుధాకర్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయన, పరమయ్య, సాయికుమార్, శంకర్, శ్రీపాల్, శేఖర్,ఆంజనేయులు, క్రిష్ణ, యాదయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సంగీతంలో గిన్నిస్ రికార్డ్ సాధించిన తండ్రి కూతుళ్ళను అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ ( జూన్ 03) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుణోదయ నగర్ కాలనీ కి చెందిన దాసరి సురేష్ బాబు (జానీ) వయస్సు 42 సం . అతని కూతురు దాసరి రియా రోస్లిన్ (స్టెఫీ) వయస్సు 8 సం.హాలెల్ మ్యూజిక్ స్కూల్ డైరెక్టర్ అగస్టిన్ దండింగి ప్రోత్సాహం తో తండ్రి కూతురు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు తెలిపారు. వారిని కుటుంబ సభ్యులు, బంధువులు స్థానికులు అభినందించారని వెల్లడించారు. సురేష్ ప్రస్తుతం ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. రియా హైదరాబాద్‌లోని డాన్ బాస్కో స్కూల్‌లో 4వ తరగతి చదువుతోందన్నారు. ఆన్ లైన్ లో నిర్వహించిన సంగీత కచేరి పోటీలో 18 దేశాల నుండి విద్యార్థులు కీబోర్డ్ మెలోడీలను వాయించారు. ఈ పోటీలో 1046 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారి రిచర్డ్ స్టెన్నింగ్ దీనిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌గా గుర్తించారు.సురేష్ మరియు రియా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వతంత్రంగా తమ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు. తండ్రి కూతుళ్లను అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసానికి తీసుకువెళ్లగా సురేష్ , రియా అద్భుతమైన విజయాన్ని అభినందిస్తూ సత్కరించారు.ఈ కార్యక్రమంలో వినయ్ రెడ్డి, నరేంద్ర బాబు, ప్రసాద్ రెడ్డి, విజయ్ పద్మనాభన్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూసమస్యల సమగ్ర పరిష్కారం : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

## అబ్దుల్లాపూర్‌మెట్ రైతు వేదికలో భూభారతి చట్టం రెవెన్యూ సదస్సు నిర్వాహణ





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-03) : భూభారతి చట్టంతో భూ సమస్యలకు సమగ్రంగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని రైతు వేదికలో భూభారతి చట్టం పై రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో భూసమస్యలు మరింత పెరిగి రైతులకు పెను ప్రమాదంగా మారిందన్నారు. ధరణితో రైతులకు జరుగుతున్న అన్యాయాలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి రైతులకు సమగ్ర చట్టం తేవాలని భావించి భూభారతికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. భూకబ్జాదారులకు తగిన బుద్ధి చెప్పాడానికే భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. రెవెన్యూ విభాగంలో రైతులకు ఎదురు అవుతున్న సమస్యలను పరిష్కరించేందుకే భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. నెలల తరబడి కార్యాలయాల చుట్టు రైతులు తిరగకుండా భూభారతి చట్టాన్ని రూపొందిచడం జరిగిందన్నారు. భూభారితితో భూసమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు వీలుఅవుతుందన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రైతుల భూసమస్యలకు భూభారతి చట్టంతో శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసమే పని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిన బీఆర్ ప్రభుత్వం ఏ ఒక్క పేదవాడికి కూడ డబుల్ బెడ్‌రూం, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేస్తుందన్నారు. అర్హులైన ప్రతి కుంటుంబానికి త్వరలోనే రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, మాజీ ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బింగి దేవదాస్ గౌడ్, మాజీ ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్, కొలన్ శ్రీధర్‌రెడ్డి, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీరాజు, మాజీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణవిజయాశేఖర్‌రెడ్డి, హయత్‌నగర్ సహకారం సంఘం చైర్మన్ చామ కృష్ణా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిద శాఖల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మక్తమాధారం, న్యామతాపూర్ రెవెన్యూ సదస్సులకు 64 దరఖాస్తులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 03): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి ఆర్‌ఓఆర్ చట్టం అమలుద్వారా రైతుల భూసమస్యల పరిష్కారానికి మంగళవారం కడ్తాల్ మండలం మక్తమాధారం, న్యామతాపూర్ గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి వివిధ రకాల భూసమస్యలకు సంబంధించి 64 దరకాస్తులు అందినట్లు కడ్తాల్ తహసీల్దార్ షేక్ ముంతాజ్ బేగం తెలిపారు.ఈ సందర్భంగా మక్తమాధారం గ్రామపంచాయతిలో 26 దరకాస్తులు, న్యామతాపూర్‌లో 38 దరకాస్తులు భూమి, రెవెన్యూ సంబంధిత దరకాస్తులు అందినట్లు ఆమె తెలిపారు. ఈమేరకు రైతుల నుండి అందిన దరకాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తహసీల్దార్ పేర్కొన్నారు. మక్తమాధారంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మార్కెట్‌కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి,రైతులతో పాటు రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారని తహసీల్దార్ వెల్లడించారు.

# ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 03): తెలంగాణ రాష్ట్రంలో నూతన రెవెన్యూ చట్టం భూ భారతి అమలు భాగంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలోని బాచుపల్లి, దెబ్బడగూడ గ్రామంలో రెవెన్యూ డివిజన అధికారి జగదీశ్వర్ రెడ్డి, తాహసీల్దార్ గోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కప్పాటి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు పెరిగి భూ సమస్యలతో రైతులు అవస్థలు పడ్డారని వాటిని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ తీసుకవచ్చిన ధరణిలో తలెత్తిన సమస్యలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వం సమస్యలు లేకుండా రికార్డులన్ని సరళతరం చేసే లక్ష్యంతో ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు ధరణి స్థానంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి పోర్టల్‌ను తీసుకవచ్చిందని అన్నారు. భూ సమస్యల శాశ్విత పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఎండి సులేమాన్, అందుగుల సత్యనారాయణ, కృష్ణ, సరికొండ పాండు, మహేందర్,అజీజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్, కత్తుల వెంకటేష్, బుక్క పాండురంగారెడ్డి, మలగల విజయ్, ఆరోగ్య రెడ్డి, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ శ్రీనివాస్,ఆరోగ్యరెడ్డి, మద్దెల రాములు, గుండాల సురేష్, నాయకులు శంకరయ్య, శ్రీశైలం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన

★ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 03): కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో శ్రీశ్రీశ్రీ రే ణుక ఎల్లమ్మ,పోచమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు,నిర్వహకులు సబితారెడ్డి ఘనంగా స్వాగతం పలికి సంప్రదాయ బద్దంగా ఆహ్వానించారు. దేవాలయ అభివృద్ధికి కావల్సిన సౌకర్యం కల్పిస్తామని, గ్రామస్తుల అభ్యర్థన మేరకు మరిన్ని అభివృద్ది పనులు చేపడుతామని ఈసందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, స్థానిక తాజా, మాజీ సర్పంచ్ బ్రాహ్మణపల్లి జ్యోతిచంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, నాయకులు లక్ష్మీనర్సింహరెడ్డి, కాకి రాములు, సురసాని రాజశేఖర్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, పొట్టి ఆనంద్, సురసాని శేఖర్‌రెడ్డి, సామ ప్రకాష్‌రెడ్డి,గంగాపురం గోపాల్‌రెడ్డి, తాళ్ల కార్తిక్, బర్కం వెంకటేష్, బొక్క దీక్షిత్‌రెడ్డి, కాకి నర్సింహ, గొర్రెంకల రామకృష్ణ, దర్శన్‌రెడ్డి, శివప్రసాద్ చారీ, పాండు, తిరుపతయ్య,అంజయ్య, వెంకట్‌రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హరీష్‌రావు జన్మదిన శుభాకాంక్షలు..



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 3)ః బిఆర్‌ఎస్‌పార్టీ మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదినం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో గులాబీ సైనికులతో కలిసి బటల్ ప్లై సర్కిల్ చింత చెట్టు కూడలిలో వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సినియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి మూడవ దశ గ్రామ
# రెవెన్యూ సదస్సులు ప్రారంభం




- రెవెన్యూ సదస్సులను పరిశీలించిన అదనపు కలెక్టర్
- భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి
- రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామిర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 3):**
జిల్లాలో మూడవ దశ భూ భారతి రెవెన్యూ సదస్సులు నిన్న జూన్ 3న మంగళవారం ప్రారంభమయ్యాయి. జిల్లాలోని మేడ్చల్, శామీర్ పేట, కీసర, ఘట్కేసర్,మూడుచింతలపల్లి, దుండిగల్ గండి మైసమ్మ మండలంలోని గ్రామాల్లో ఈ రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి.జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఈ రెవెన్యూ సదస్సుల పరిశీలనలో భాగంగా మంగళవారం అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఘట్‌కేసర్ మండలం లోని ఎదులాబాద్, మార్జాతిగూడ, శామీర్‌పేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామాలలోని వార్డ్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు.

**రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి :**
ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే, ఏ విధంగా సదస్సులు నిర్వహిస్తున్నారని అక్కడి తహాశీల్దార్ ను, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అర్జీలను నిర్దేశిత కోడ్‌లతో నమోదు చేయాలనీ, రైతులు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని అవగాహన కల్పించాలని సూచించారు. అర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, పరిష్కరించాలని రెవెన్యూ అధికారుల ఆదేశించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందన్నారు. సమస్యలను ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వంపై భరోసా కల్పించాలన్నారు. వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలన్నారు.

**ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఫిర్యాదు చేయవచ్చు:** జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్టు తెలిస్తే గ్రామ సదస్సుల్లో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయం దృష్టికి వచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన రెవెన్యూ అధికారుల ఆదేశించారు. అలాగే, అర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదారునికి రశీదులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్, శామీర్‌పేట్ తహాశీల్దార్లు రజిని, యాదగిరి రెడ్డి, డిప్యూటి తహాశీల్దార్ భాస్కర్, ఆర్ఐ లు కావ్య, సాయిరామ్, సిబ్బంది ఆధిత్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లకు అర్హులైన వారి నుండి
# దరఖాస్తులు స్వీకరించాలి...

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 03):పెన్షన్లకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులు సూచించారు.మంగళవారం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద రైతు ఆత్మహత్య కుటుంబాలు మరియు వితంతు పెన్షన్ ప్రతిపాదనలు తదితర అంశాలపై సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ జిల్లా అదనపు కలెక్టర్ లు, డిఆర్డిఓ, రెవెన్యూ భాగాల సంబంధించిన అధికారులతో జూమ్ సమావేశం ద్వారా సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ... ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి ఆర్థిక సహాయం పొందే విధంగా దరఖాస్తుల స్వీకరించి ప్రతిపాదన రూపొందించాలన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం నుండి పెన్షన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జూమ్ సమావేశంలో కలెక్టరేట్ నుండి డి, హెచ్ సూపరింటెండెంట్ లు వెంకటేశ్వరి, నేమత్ అలీ, ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ మహమూద్ అలీ, డిపిఎం నర్సింలు పాల్గొన్నారు.



# బెస్ట్ అవేలబుల్ స్కూల్స్‌లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పి.కమలాకర్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( జూన్ 03 ):2025 -2026 సంవత్సరమునకు గాను జిల్లాలోని అర్హులైన యస్. సి . కులమునకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల నుండి బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ యందు 1 వ తరగతికి ( డేస్ స్కాలర్) మరియు 5 వ తరగతికి (రెసిడెన్షియల్) లలో ప్రవేశములకై దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పి.కమలాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు వికారాబాద్ జిల్లాకి చెందిన వారై ఉండాలని, తలిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలవారికి రూ. 2.00 లక్షలు మరియు గ్రామీణ ప్రాంతాలవారికి 1.50 లక్షలకు మించని వారై ఉండాలని తెలిపారు. దరఖాస్తు పారముతో పాటు దిగువ చూపిన ధృవపత్రములు జతపరిచి తేది 16.06.2025 లోగ అన్ని కార్యాలయముల పని దినములలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలేక్టరేట్ కార్యాలయంలో గల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా కార్యాలయము యందు సమర్పించాల్సిందిగా ఆయన తెలిపారు. అలాగే ప్రతి కుటుంబంలో నుండి ఒక్కరికి మాత్రమే అర్హత ఉంటుందని అన్నారు. 1వ తరగతిలో ప్రవేశముకు దరఖాస్తు చేసుకోను విద్యార్థులు కులము, ఆదాయము, స్థానిక / రెసిడెన్స్ తదితర ధృవ పత్రములు మీ సేవ నుండి పొందినవి, పుట్టిన తేది సర్టిఫికేట్ 01.06.2019 నుండి 31.05.2020 ల మద్య జన్మించిన వారై ఉండాలని ఆయన తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశముకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కులము, ఆదాయము, స్థానిక / రెసిడెన్స్ తదితర ధృవ పత్రములు మీ సేవ నుండి పొందినవి మరియు 4 వ తరగతి పాసైన బోనపైడు సర్టిఫికెట్ సమర్పించాల్సిందిగా ఆయన తెలిపారు. ఇతర సమాచారము దరఖాస్తు ఫారము కొరకు వికారాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా కార్యాలయము కలెక్టరేట్ కాంప్లెక్స్ రూమ్ నెం యఫ్ 10 యందు సంప్రదించ వలసిందిగా ఆయన ఆ ప్రకటన తెలిపారు.

# జూన్ 6 నుండి 19 వరకు బడిబాట

## ఎంఈఓ జమదగ్ని



కీసర,మేజర్ న్యూస్ జూన్ 03): జూన్ 6వ తేదీ నుండి 19 తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కీసర మండల ఎంఈఓ జమదగ్ని తెలిపారు. 6వ తేదీన గ్రామసభ నిర్వహించాలని తెలిపారు.7వ తేదీన ప్రతీ ఇంటిని సందర్శించి బడీడు పిల్లలను గుర్తించాల న్నారు. 8 నుంచి 10 తేదీ వరకు కరప త్రాలతో ఇంటింటి ప్రచారం, అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన, డ్రాప్‌ఔట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడంతో పాటు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పించాలి. 11 వ తేదీన ఈ నెల ఆరవ తేదీ నుంచి పదవ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించాలి. 12వ తేదీన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో ప్రారంభించాలని, అదే రోజు విద్యార్థు లకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం లను అందించాలన్నారు.13న సామూ హిక అక్షరాభ్యాసం, బాలలసభ.16న ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ఐపి దినోత్సవం నిర్వహి స్త మన్నారు.17న విలీన విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.18న తరగతి గదుల డిజిటలీ కరణపై అవగాహన, మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలి. 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలని సూచించారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు..

## తహసిల్దార్ భరత్

**పూడుర్, మేజర్ న్యూస్ (జూన్ 03):**
భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ భరత్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోమన్గుర్తి, గుంగుపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా సోమన్గుర్తి లో 25,గోంగూపల్లిలో 16 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భూభారతితో సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తామని తెలిపారు.నేటి నుంచి రెవెన్యూ సదస్సులు మంచన్పల్లి,మేడిపల్లి కలాన్, 5వ,తేదీన చింతలపల్లి, పూడుగుర్తి, మేడికొండ,6వ, తేదీన తుర్క ఎన్కేపల్లి,కొత్తపల్లి, 9వ,తేదీన నిజాంపేట్ మేడిపల్లి, భాకాపూర్, 10వ,తేదీన కంకల్, కండ్లపల్లి, 11వతేదీన



గట్టుపల్లి,మన్నెగూడ,12వ, తేదీన పెద్ద ఉమ్మెంతాల్, చెన్గోముల్,13వ,తేదీన సిరిగాయపల్లి, అంగడి చిట్టంపల్లి,16వ,తేదీన రేగడి మామిడిపల్లి, పోతిరెడ్డి గూడా, 17వ,తేదీన తిరుమలాపూర్, చిలాపూర్, 18వ,తేదీన కడుమూరు, ఎన్కేపల్లి,19వ, తేదీన మిట్ట కంకల్, నిజాంపేట్ మేడిపల్లి,20వ తేదీన కుత్బుల్లాపూర్, పూడుర్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఎమ్మార్వై శ్రావ్య,మాజీ సర్పంచ్ పెంటయ్య, నాయకులు రఘురాం రెడ్డి,చిన్న నారాయణ, వెంకటేష్,మండల స్థాయి అధికారులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడిపితే కఠిన చర్యలు :ఎస్ఐ గిరి



యాలాల మేజర్ న్యూస్:(జూన్ 03) వాహనాదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గిరి హెచ్చరించారు. మండలంలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా వద్ద ఎస్ఐ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపితే సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని అన్నారు.ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రతాప్ సింగారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకే
# కేటాయించాలని కోరుతూ మంత్రి శ్రీధర్ బాబుకి వినతి

ఘట్‌కేసర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 03) : అర్హులైన పేదలకు చెందాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అనర్హులకు కేటాయిస్తున్నారి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రతాప్ సింగారం మాజీ సర్పంచ్ వంగూరి శివశంకర్, గ్రామస్తులతో మంగళవారం జిల్లా ఇన్చార్జీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును కలసి వినతి పత్రం అందజేశారు. పోచారం మున్సిపాలిటీ వరిధి ప్రతాప్ సింగారంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అర్హులకు కాకుండా తన అనుచరులకు, పార్టీ కార్యకర్తలకు అనర్హులకు కేటాయించాలని అధికారులపై ఒత్తడి తీసుకవస్తున్నారనే ఆరోపణలతో గత రెండు రోజుల క్రితం రోడ్డుపై బయటాయించి ధర్నా చేసిన విశయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ శివశంకర్, గ్రామస్తులు మంత్రిని కలసి వినతి పత్రం అందించి వారి బాధను మొరపెట్టుకున్నట్లు, ఈ మేరకు మంత్రి స్పందించి అనర్హులకు కాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు చెందే విధంగా చర్యలు తీసుకోవాలని ఫోన్ ద్వారా కలెక్టర్ ను ఆదేశించినట్లు శివశంకర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికే అందించాలనే స్పష్టమైన లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రాజకీయాలకు అతితంగా క్షేత్ర స్థాయిలో సర్వే చేసి అర్హులైన వారికి ఇండ్లు కేటాయించాలని మంత్రి సూచించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి మంద సంజీవ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం.

# హైదర్ షాకోట్ పిఏసిఎస్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 03)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ పి ఎ సి ఎస్ మొదటి అంతస్తు నూతన భవనాన్ని మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసిపి చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య, హైదర్ షాకోట్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ బొర్రా రాందాస్ ముదిరాజ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సహకార కో-ఆపరేటివ్ సొసైటీ 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా హైదర్ షాకోట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బొర్రా రామదాస్ ముదిరాజ్ తన సొంత నిధులు 6 లక్షల రూపాయలను వేచించి. హైదర్ షాకోట్ లోని పిఏ సిఎస్ అదనపు అంతస్తుని నిర్మాణం చేపట్టారని వెల్లడించారు. ఇలా తన సొంత నిధులతో నిర్మాణ పనులను పూర్తిచేసిన బొర్రా రాందాస్ ముదిరాజ్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో,గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, బిజిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్, హైదర్శకోట్ పిఏసిఎస్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు,మాజీ కార్పొరేటర్‌లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులు
# భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం...

- ప్రజల ముంగటి ప్రభుత్వ పాలన
- తాండూర్ డివిజన్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 3:-** భూ భారతి రెవిన్యూ సదస్సులు రైతులసమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాండూర్ డివిజన్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు మంగళవారం తాండూరు మండల పరిధిలోని ఎల్మ కన్య గ్రామంలో తాండూర్ తాసిల్దార్ తారా సింగ్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి తాండూర్ డివిజన్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పాల్గొన్నారు ఈ సదస్సులో పలువురు రైతుల నుంచి భూ సమస్యలు, పాస్ బుక్కు సమస్యలు, రీ సర్వే, ముటేషన్ కు సంబంధించిన తదితర అంశాలపై పలువురు రైతులు నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతులు సందేహాలను సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలను చేసారు. డాక్యుమెంట్లు లేనివారు మరియు పూర్వం తప్పులు పడిన వాటికి సంబంధించినవి సరిచేసు కోవాలిని తెలిపారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తొందరగా పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులు ఉపయోగించుకొని పట్టాదారు, భూ సమస్యలు పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. తాసిల్దార్ తార సింగ్ మాట్లాడుతూ ఎల్మకన్న రైతు సదస్సులో రైతుల నుండి 13 దరఖాస్తులు రాగా చంద్రవంచ నుండి 4 దరఖాస్తులు వచ్చినప్పుడు పేర్కొన్నారు రైతులు అధార్య పడకుండా ఎలాంటి సమస్యలు ఉండా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి సమస్యలు పరిష్కారం ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులో 11 దరఖాస్తులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 3) : భూభారతి రికార్డ్స్ ఆఫ్ రైట్ ఇన్ ల్యాండ్ చట్టం 2025 లో భాగంగా రెవెన్యూ సదస్సును తహసిల్దార్ లలిత ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని రామునుంతల గ్రామంలో ని రైతు వేదికలో నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి 9 దరఖాస్తులను స్వీకరించి నట్లు తాహసిల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. భూ సమస్యలు ఉన్న రైతులు ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని రైతులుసద్వినియోగం చేసుకొని గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన గొర్రెల అమ్మకాలు

బక్రీద్ సందర్భంగా గొర్రెల జత రూ.35 వేల నుండి 45 వేల వరకు విక్రయం

**జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 03):** బక్రీద్ పండగ సమీపిస్తున్న సందర్భంగా జల్ పల్లి కార్గో రోడ్డులో గొర్రెల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. జల్ పల్లి మున్సిపాలిటీ ఏర్పోర్ట్ రోడ్డులో పొట్టేళ్లు, గొర్రెలు, మేకలను అమ్మకానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ ఈనెల జూన్ 7న ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకోనున్నారు. అయితే బక్రీద్ సందర్భంగా జల్ పల్లిలో గొర్రెల ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. గతేడాది ఉన్న ధరల కంటే ఇప్పుడు వేల రూపాయలు ఎక్కువ పలుకుతున్నాయి. నగరంలో గొర్రెల ధరలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి.ఒక జత గొర్రెలను వ్యాపారులు రూ. 35 వేల నుండి 45 వేలకు విక్రయిస్తున్నారు. గత ఏడాది బక్రీద్ సమయంలో ఉన్న ధర కంటే దాదాపు రూ. 8 వేలు ఎక్కువ అని వ్యాపారులు అంటున్నారు. తెలంగాణలోని జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీ నుంచి కూడా హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు గొర్రెలు తరలివస్తున్నాయని, రేట్లు పెరగడానికి ఇంధన ఛార్జీలు కూడా కారణమని వ్యాపారులు చెబుతున్నారు. బక్రీద్ పండగ దగ్గర పడుతుండటంతో ధరలు మరింత పెరుగుతాయని అన్నారు. నగరానికి సమీపంలో ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీ ఏర్పోర్ట్ రోడ్డులో ఖాళీ ప్రదేశం ఉండటం దానికి తోడు ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండకుండా, అమ్మకానికి ఎంతో అనువైందన్నారు. ఇక్కడ గొర్రెలను, మేకలను కొనుగోలు చేయడానికి నగర పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు వస్తారన్నారు. బక్రీద్ సమయంలో గొర్రెలను వధించే ప్రక్రియనే ఖుర్బానీ అంటారు. ప్రస్తుత కాలంలో అపార్ట్మెంట్లలో ఖుర్బానీ చేసేందుకు చోటు ఉండటం లేదు. దాన్ని దృష్టిలో ఉంచుకుని కొందరు ఖుర్బానీ చేసిన తర్వాత మాంసాన్ని బంధువులు, స్నేహితులకు ఇంటికే తీసుకొచ్చి పంచిపెడుతారు. అయినా నగరంలో చాలా మంది ఖుర్బానీ కోసం జంతువులను కొనుగోలు చేసే సాంప్రదాయ పద్ధతిని ఇష్టపడుతున్నారు. కేవలం హైదరాబాద్ నగరంలోనే లక్షల కొద్దీ గొర్రెలు అమ్ముడుపోతాయని అంచనా. ముస్లింలు సాంప్రదాయం ప్రకారం గొర్రెలను బలి ఇచ్చి మాంసాన్ని మూడు సమాన భాగాలుగా విభజిస్తారు. ఒక భాగం స్నేహితులు, పరిచయస్తులు, కుటుంబ సభ్యులకు పంచుతారు. మిగతా భాగం పేదలకు ఇస్తారు. మిగిలిన చివరి భాగం గ్రహీత కోసం ఉంచుతారు. గొర్రెల విక్రయం కోసం జల్ పల్లిలో ప్రత్యేక కౌంటర్లు ఉంటాయన్నారు.



# ఐటిఐలో మొదటి విడత ప్రవేశాలకు నోటిఫికేషన్

**- ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐటిఐ వికారాబాద్ నరేంద్ర బాబు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( జూన్ 03 ): ఐటిఐ మొదటి విడత అడ్మిషన్స్ కొరకు వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కోర్సులలో 2025-26/27(1సంవత్సరం మరియు 2 సంవత్సరం) విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో చేరేందుకు విద్యార్థిని మరియు విద్యార్థుల నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ మరియు ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐటిఐ వికారాబాద్ నరేంద్ర బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులందరూ https://iti.Telangana.gov.in వెబ్సైట్ నందు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు తేదీ 02/06/2025 నుండి 21/06/2025 వరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి సదా అవకాశాన్ని ఆసక్తిగల పదవ తరగతి మరియు ఎనిమిదవ తరగతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరముల కోసం 9177472488 / 8555865421/ 9177954208 నెంబర్లను సంప్రదించగలరు.

## జిల్లా పంచాయతీ కార్యదర్శుల గౌరవ అధ్యక్షులు

# ఎన్కతల పంచాయతీ కార్యదర్శికి ఉత్తమ అవార్డు



**మోమిన్‌పెట్,మేజర్‌న్యూస్(జూన్03):** తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షులు, ఎన్కతల పంచాయతీ కార్యదర్శి నర్సింలుకు ఉత్తమ అవార్డు లభించింది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ అవార్డు గ్రహీత, కార్యదర్శి నర్సింలు మాట్లాడుతూ..... విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను పొందేందుకు, కృషి చేసినందుకు ఉత్తమ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ అవార్డు రావడం పట్ల ఎన్కతల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి నందుకే తమకు అవార్డు రావడం జరిగిందన్నారు ప్రభుత్వ ఉద్యోగ తను ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో పనిచేసి ప్రజల మెప్పు పొందడమే తమ ముఖ్య ఉద్దేశం అన్నారు.

# స్పీకర్ చేతుల మీదుగా ప్రశంశా పత్రాని అందుకున్న వార్డేన్

**మర్పల్లి మేజర్‌న్యూస్ (జూన్03)**
తను చేస్తున్న ఉత్త మసేవలను గుర్తించి తెలంగాణాప్రభూత్వం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చేతుల మీదుగా ప్రశంశాపత్రాన్ని అందుకోవడం తన జీవితం ధన్యమైం దనీ బీసి.సంక్షేమా అధికారి జి.తుల్జారాంఓ ప్రకటనలో పేర్కోన్నారు.మర్పల్లి మండలం కొటమర్పల్లి గ్రామానికి చెందిన తుల్జారాం గత కొన్ని సంవత్సరాలుగా వికారాబాద్ జిల్లాలోని విధ మండలాల పరిధిలో పని చేస్తున్నవార్డెన్ తను విధులకు దుమ్మకొట్టకుండా విద్యార్థులను తన స్వంత బిడ్డాల్లాచూస్తూ వారికి అందుబాటులో ఉంటూ ఉత్తమసేవలను గుర్తించి ప్రభూత్వంరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్పీకర్ జి.ప్రసాద్‌చేతులా మీదుగా ప్రశంశాపత్రాన్ని అందుకోవడం గర్వంగా ఉందనీ తుల్జారాం పేర్కోన్నారు.

## ఫోటోరైటప్ వీధి దీపాలు పెట్టాలంటే ప్రజాపాలనలో ధరఖాస్తులు చేయాలా..

### మండల కేంధ్రంలో గత ఆర్నేళ్ళు అందకారం.

**మర్పల్లి మేజర్(న్యూస్03)**
గత కొంత కాలం నుండి మండల కేంధ్రంలో వీధి ధీపాలుఅమర్చక పోవడంతోఅక్కడక్కడ కొన్నీ దీపాలు మాత్రమే వెలుగుతున్నాయనీ భవానీ మందిరం వైపు,బీరప్పకాలనీలో వాగువద్ద వీధి దీపాలు లేక రాత్రీవేలలో విషసరాలవలన వీధి వాసులు బయందోళనకు గురవుతున్నామనీ కాలనీ వాసులు కొందరుతెలిపారు.గత నెల క్రితం కొందరు యువకులు వీధి దీపాలు లేవనీ విష సర్లా వలన ప్రమాదంఉందనీ మర్పల్లి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే అక్కడక్కడా కొని దీపాలు పెట్టి చేతులుదులుపుకున్నారు ఇక మిగతవీధిలు ఈ గ్రామ పరిధిలోనికి రావా అంటూ కొందరు ఆరోపిస్తూన్నారు.ఇక వీధిదీపాలు అమర్చాలంటే ప్రజావాణిలో ధరఖాస్తూలు చేసుకోవాలా కొత రూల్స్ఏమైనా వచ్చాయా అనీ కొందరు యువకులు ప్రశ్నిస్తూన్నారు.వీధి దీపాలకోసం డబ్బులు లేకుంటే డబ్బులిస్తామనీ కొందరు గ్రామ యువకులు పేర్కోంటున్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

- రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మార్వో వెంకటస్వామి



**యాలాల మేజర్ న్యూస్:(జూన్ 3)**
చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భూమి హక్కుల సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు యాలాల ఎమ్మార్వో వెంకటస్వామి తెలిపారు, మండలంలోని లక్ష్మీనారాయణపూర్ 5 విశ్వనాథ్ పూర్ గ్రామాల్లో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు.వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో ఆర్ఐ వేణు పంచాయతీ సెక్రెటరీ తారకచారి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం -రైతన్నకు నేస్తం





**కీసర, మేజర్ న్యూస్(జూన్ 03):**
నాణ్యమైన విత్తనం -రైతన్నకు నేస్తం కార్యక్రమం కీసర రైతువేదికలో జరిగింది. ఈ కార్యక్రమంలో క్వాలిటీ సీట్స్ డిస్ట్రిబ్యూషన్ ఎట్ ఎవ్వరి విలేజ్ క్యూ సేవ్ కింద ప్రతి గ్రామంలో ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి నాణ్యమైన మూల విత్తనం పంపిణి చేయబడినది. క్యూ సేవ్ 50 / ఎంటియు 1010 650 - 10 కేజీ బ్యాగు కీసర మండలంలో పంపిణి చేయబడినది. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని రైతులు విడియో కాన్ఫిరెన్స్లో రైతునేస్తం ద్వారా వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, పిఐటి ఏ యు నుండి వ్యవసాయ శాస్త్ర వేత్త శివాణి, ఏడిఏ వెంకట్ రాం రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ వేణుగోపాల్, కీసర మండల వ్యవసాయ అధికారి మాధవిలత, ఏవో కృష్ణవేణి, ఏఈఓ లు వందన, రాజ్ కూమార్ రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులకు అనూహ్య స్పందన...

### తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి



**రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తహసిల్దార్ వెంకట నరసింహారెడ్డి**

**శామీర్ పేట,మేజర్ న్యూస్ (జూన్ 03)**
భూ యజమానుల నుండి భూభారతి రెవెన్యూ సదస్సులకు అనూహ్య స్పందన లభించిందని మూడు చింతల పల్లి తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మూడు చింతలపల్లి రెవెన్యూ లో 37, చిన్న పర్వతాపూర్ రెవెన్యూలో 6, నాగిశెట్టిపల్లి రెవెన్యూలో 6 దరఖాస్తులు వచ్చాయని తాసిల్దార్ వెంకట్ నర్సింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, డిప్యూటీ తాసిల్దార్ అనూష, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### కమిషనర్ వెంకట గోపాల్...




**తడి పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ వెంకట గోపాల్**

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూన్3)**
పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తూము కుంట పురపాలక సంఘం కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. మంగళవారం వందరోజుల కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం పరిధిలోని ఏడవ వార్డులోని ద్వారకాపురి కాలనీ, సాయి నగర్ కాలనీ లో మున్సిపల్ సిబ్బందితో కలిసి కమిషనర్ వెంకట గోపాల్ పర్యటించి, కాలనీ ప్రజలకు తడి, పొడి మరియు హానికరమైన చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ సునీత, మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్, కాలనీ ప్రజలు, మెప్మా ఆర్పీలు, పురపాలక సంఘం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 20 వార్డులుగా అలియాబాద్ పురపాలక సంఘం

### కమిషనర్ చంద్రశేఖర్




**డ్రాఫ్ట్‌ను పురపాలక సంఘు కార్యాలయ నోటీసు బోర్డు పెడుతున్న కమిషనర్ చంద్రశేఖర్**

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 03)**
అలియాబాద్ పురపాలక సంఘం లో విలీనమైన గ్రామాలతో కలిపి మొత్తం 20 వార్డులుగా పునర్విభజన చేయడం జరిగిందని మంగళవారం కమిషనర్ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.... పునర్విభజనలో భాగంగా మొత్తం 20 వార్డులుగా అలియాబాద్ పురపాలక సంఘం డ్రాఫ్ట్ ప్రతిపాదన తయారుచేసి, పురపాలక సంఘం కార్యాలయం వద్ద నోటీస్ బోర్డ్‌లో పెట్టడం జరిగిందని, డ్రాఫ్ట్ ప్రతిపాదనలపై ఎలాంటి అభ్యంతరాలు, సూచనలు ఉన్న ఈనెల 11 తేదీలోపు పురపాలక సంఘం కార్యాలయంలో వ్రాత పూర్వకంగా ఇవ్వాలని కోరారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు

**- ధరణితో పెరుకుపోయిన భూ సమస్యలు**

**-భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం**

**-ముడిమ్యాల సొసైటీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 3) ః భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని ముడిమ్యాల సహకారం సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతులకు రెవెన్యూ సదస్సుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత పదేళ్లలో భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం భూ భారతి తీసుకొచ్చిందన్నారు. గతంలో రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావాలంటే కలెక్టర్ స్థాయిలో ఉండేవని, ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యేలా కొత్త చట్టం రూపొందించారన్నారు. గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడంతోపాటు సర్వేయర్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చెపడుతుందన్నారు. గత పదేళ్లలో ధరణి పేరుతో లక్షలాది భూ సమస్యలు పెరుకుపోయాయని, వాటిని పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందన్నారు. రైతుల వద్దకు రెవెన్యూ అధికారు వచ్చి భూ సమస్యల ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటారన్నారు. ధరణిలో డబ్బులిస్తే పనులు జరిగేవని, భూ భారతిలో పైసా ఖర్చు లేకుండా రైతుల భూ సమస్యలు పరిష్కారం కానున్నాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతుల ప్రమేయం లేకుండానే రైతులు భూ సమస్యల్లో చిక్కుకున్నారని, గత ప్రభుత్వం చేసిన తప్పులను సవరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. రైతులు ఏళ్ల నుంచి కార్యాలయాల చుట్టు తిరిగిన పరిష్కారం కానీ భూ సమస్యలు ఈ సదస్సుల ద్వారా పరిష్కారం కానున్నాయన్నారు. రెవెన్యూ సదస్సులో రైతులు పాల్గొని తమ భూ సమస్యలపై ఫిర్యాదులు అందించి పరిష్కరించుకోవాలని సూచించారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీవో చంద్రకళ

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 3) ః రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మండల పరిధిలోని ముడిమ్యాల, ఆలూరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యల ఫిర్యాదలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భూ భారతి చట్టం ద్వారా రైతులకు సేవలు అందించనున్నట్లు, రైతులు అందించిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. భూ రికార్డుల్లో తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, పట్టా పాసుపుస్తకం లేకపోవడం వంటి తదితర భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులకు రైతులు అందుబాటులో ఉండి తమ భూ సమస్యలు ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో సహకారం సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, సీఐ భూపాల్ శ్రీధర్, డిప్యూటి తహసీల్దార్ రాజేందర్, ఆర్ఐలు చంద్రమోహన్, పవన్‌కుమార్, సినియర్ అసిస్టెంట్లు పాండు,



దుర్గేశ్వర్, జూనియర్ అసిస్టెంట్లు మహేందర్, నర్సింహులు, భాగ్యలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా జగన్, సహాయ కార్యదర్శిగా ఎర్ర లింగం ఎన్నిక



పల్లాటి జగన్, నవ తెలంగాణ



ఎర్ర లింగం, సూర్య

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 03) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మంచాల మండలం నుండి పల్లాటి జగన్ (నవ తెలంగాణ ), సహాయ కార్యదర్శిగా ఎర్ర లింగం (సూర్య ) ఎన్నికయ్యారు. మంగళవారం బొంగుళూరులో జరిగిన ఆ సంఘం సమావేశంలో నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు అన్నారు. సమస్యలపై పోరాడేందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని కోరారు.

## రైతులకుఅందుబాటులో జీలుగు విత్తనాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 03) : ఆమనగల్లు రైతు సేవ కేంద్రం-1 లో 7.5 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు 50% సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని ఆమనగల్లు వ్యవసాయ అధికారి పెద్ది శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జిలుగు విత్తనాలు కావాల్సిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు తో స్వయంగా వచ్చి రైతు సేవా కేంద్రం-1 నందు అందుబాటులో ఉన్నావని ఆయన సూచించారు. 30 కేజీల జీలుగు బస్తా రూ.4275 /- పూర్తి ధర కాగా 50% సబ్సిడీ పోను రూ 2137/- చెల్లించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోని అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి పెద్ది శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## లాలునాయక్‌కు కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడి అభినంధనలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 03): ఆదివాసీ కాంగ్రెస్ ఎస్టీసెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాత్లావత్ శ్రీనునాయక్‌ను మంగళవారం హైద్రాబాద్‌లోని తన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఆదివాసీ కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు జఠావత్ లాలునాయక్ తెలిపారు. ఇటీవలే ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ నుండి నియామకపత్రం అందుకున్న తాను తన నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు పాత్లావత్ శ్రీనునాయక్‌ను కలిసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా నియమకపత్రం అందజేసి ఆయన తనను అభినందినట్లు లాలునాయక్ వివరించారు. జిల్లా అధ్యక్షులు పాత్లావత్ శ్రీనునాయక్‌ను కలిసినవారిలో తనతో పాటు కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల మాజీ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్ ఉన్నట్లు లాలునాయక్ తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 03):ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పహాడీ షరీఫ్ ఎస్సై వెంక టేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం. గత నెల 31 శనివారం రాత్రి పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ లో పి రమేష్ డ్యూటీ లో భాగంగా పెట్రోలింగ్ చేస్తుండగా, ఈనెల 1న తెల్లవారుజామున 3:30 గంటలకు బాకీ మల్లేష్ అనే వ్యక్తి నుండి అతనికి డయల్ 100 కాల్ వచ్చింది. అతను తుక్కుగూడ నుండి సర్కిల్ సిక్స్ రెస్టారెంట్ సమీపంలోని పహాడీ షరీఫ్ రోడ్డులో జరిగిన ప్రమాదం గురించి తెలియజేశాడు. గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపై తీవ్ర గాయాలతో పడి ఉన్నాడని, అతనిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిందని మల్లేష్ అనే వ్యక్తి పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో పెట్రోలింగ్ చేస్తున్న రమేష్ కు సమాచారం అందించాడు. ఈ విషయంపై పహాడి షరీఫ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తి బతికే ఉన్నాడని, తల, చేతులు, కాళ్లపై తీవ్ర రక్తస్రావం అవుతున్నట్లు గమనించి, వెంటనే 108కు ఫోన్ చేసి గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అదే రోజు సాయంత్రం 4:52 గంటలకు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మరణించాడని ఉస్మానియా ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. అయితే మరణించిన వ్యక్తి తుక్కుగూడ పరిసర ప్రాంతాలలో తన అవసరాల కోసం భిక్షాటన చేసే వ్యక్తిగా గుర్తించారు. వీటి ఆధారంగా పహాడీ షరీఫ్ ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మాజీమంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 03): ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ హైదరాబాద్ లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, ఆమనగల్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డిలు కలిసి వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. అనంతరం హరీష్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయకపోగా రైతన్నలు నడ్డి విరుస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆలస్యం జరుగుతున్న కారణంగా అకాల వర్షాలకు రైతులు పూర్తిగా నష్టపోతున్నారని సన్నరకం వడ్లకు 500 బోనస్ ఇవ్వడం లేదని రైతు లకు పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా రావటం లేదని రైతు బీమా ఇన్సూరెన్స్ కంపెనీకి డబ్బులు చెల్లించకపోవడంతో రైతు బీమా కూడా రైతులకు అందే పరిస్థితి లేదని వారు గుర్తు చేశారు.గతంలో మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు మాజీ మంత్రి హరీష్ రావును కోరినట్లు తెలిపారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి: మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 03) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వా వార్డులో గుడ్ లుక్స్ బోటిక్ కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్‌ప్రారంభించిన పాస్టర్ పత్తి రూప ,పత్తి కరుణ్ ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ కే. ఉషారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలని . సొంత నైపుణ్యంతో సమాజంలో ఎదగాలనుకునే మహిళలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం డిజైనర్ శోభ మాట్లాడుతూ తన బోటిక్ లో అన్ని రకాల డిజైనర్ బ్లౌసేస్, మగ్గం వర్క్, అండ్ టైలరింగ్ ,కంప్యూటర్ ఎంబ్రాయిడరీ స్టిచింగ్ చేయబడును అని చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ పత్తి ప్రవీణ్, స్థానికులు మస్రత్ యాసీన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతానికి కాడెద్దు మృతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 03): మాడ్గుల మండలం ఫిరోజ్‌నగర్ (పేట) గ్రామానికి చెందిన రైతు బన్నె జంగయ్యకు చెందిన ఎద్దు మంగళవారం తన వ్యవసాయ పొలం సమీపంలో ఉన్న కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అర్తువైర్ తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. బన్నె జంగయ్య తన ఎద్దులను మేతకొరకు వదులగా ప్రమాదవశాత్తు కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ అర్త్ వైర్ తగులడంతో ఎద్దు మృతిచెందినట్లు, కంచెలేకుండ ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తరుచూ మూగజీవాలు, పశుసంతతి ప్రమాదాలకు గురవుతున్నట్లు వారు వివరించారు. ఈ మేరకు మృతిచెందిన ఎద్దు విలువ సుమారు లక్ష రూపాయల విలువ ఉంటుందని బాధిత రైతు జంగయ్య వాపోయాడు. ప్రమాదంలో కాడెద్దును కోల్పోయిన బాధిత రైతు బన్నె జంగయ్య కుటుంబానికి ప్రభుత్వం విద్యుత్‌శాఖాపరంగా తగిన పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఫిరోజ్‌నగర్ గ్రామ మాజీ సర్పంచ్ కూకుట్ల వెంకటమ్మజంగయ్య, కాంగ్రెస్ నాయకులు గోసుల వెంకటేష్‌లు కోరారు,

# మహీంద్రా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా డీన్‌గా జయరాం రఘునాథ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: మహీంద్రా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా డీన్‌గా డాక్టర్ జయరాం రఘునాథ్ నియమితులయ్యారు. ఆయన న్యాయ విద్యావేత్త, పరిశోధకుడు. ఈ రంగంలో ఇరవై ఐదు సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. ఆయన ఇంతకముందు జైపూర్లో ఉన్న జీడీ గోయంకా విశ్వవిద్యాలయం, మణిపాల్ విశ్వవిద్యాలయంలో డీన్‌గా పని చేశారు. న్యాయ విద్యలో ప్రొఫెషనల్ ప్రాక్టీస్‌ను సమగ్రంగా చేర్చే విషయంలో అనేక ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగా ఆయన ఏర్పాటు చేసిన ఇన్‌స్టిట్యూషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్లు ఏపీసీఏఎం ద్వారా ఉత్తమ ఏడీఆర్ ఇన్నోవేషన్‌గా గుర్తింపు పొందాయి. విద్యార్థి కేంద్రీకృత, పరిశ్రమకు అనువైన పాఠ్యాంశాల రూపకల్పనలో ఆయనకు నైపుణ్యం కలదు. న్యాయ విద్యలో నూతనత్వానికి మార్గం సుగమం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా న్యాయ విద్యను అభివృద్ధి చేయడంలో కృషి చేశారు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యజులు మెదురి మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ లా డీన్‌గా డాక్టర్ జయరామ్ రఘునాథ్‌కు సాదర స్వాగతం పలుకుతున్నామన్నారు. ఆయన దార్శనికత, ఆకడమిక్ నైపుణ్యంపై ఉన్న నిబద్ధత మహీంద్రా విశ్వవిద్యాలయం న్యాయ విద్యను పునర్నిర్మించాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జయరామ్ రఘునాథ్ మాట్లాడుతూ భారతదేశంలో న్యాయ విద్యకు ఇది ఒక మైలురాయి అన్నారు. మహీంద్రా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లాను గ్లోబల్ అవగాహనతో కొత్త దిశలో ముందుకు తీసుకెళ్లే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సాంకేతికత, అంతరశాఖల విద్యా విధానం, నైతికత, సామాజిక న్యాయం పట్ల స్పృహ పెరుగుతుందని తెలిపారు. డాక్టర్ రఘునాథ్ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరిశీలన కమిటీలో ఉన్నారు. ఈ కమిటీలో పాఠ్యాంశాల రూపకల్పన, అంతర్జాతీయ సహకారం, న్యాయ విద్యలో డిజిటల్ పరివర్తన, ఫలితాల ఆధారిత అభ్యాసానికి విశేషంగా కృషి చేశారు.

## 9ఎం హాస్పిటల్‌లో భారతదేశంలో మొట్టమొదటి సారిగా సమగ్రమైన పునర్నిర్మాణ, కాస్మెటిక్ గైనకాలజీ విభాగం ప్రారంభం






ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ లోని ప్రీమియం విభాగం అయిన 9ఎం హాస్పిటల్ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా సమగ్రమైన పునర్నిర్మాణ, కాస్మెటిక్ గైనకాలజీ విభాగాన్ని ప్రారంభించింది. మహిళల లైంగిక ఆరోగ్యానికి ప్రత్యేక మైన ఈ విభాగం సురక్షిత, నొప్పి రహిత, ఆధునిక పరిష్కారాలతో మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్థాపించబడింది. సంపూర్ణ ఆసుపత్రి వాతావరణంలోనే పనిచేసే ఈ విభాగం, కౌమార దశ నుండి మాతృత్వం, మెనోపాజ్ దశల వరకు మహిళలకు గోప్యమైన, గౌరవప్రదమైన ప్రపంచ స్థాయి సేవలను అందించనుంది. ఈ విభాగానికి సీనియర్ ప్రసూతి వైద్యురాలు, కాస్మెటిక్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిభా నారాయణ్ నాయకత్వం వహిస్తున్నారు. ఆమె కరుణతో కూడిన వైద్యం, క్లినికల్ నైపుణ్యాలతో ఈ విభాగాన్ని ఆధునిక శాస్త్ర విజ్ఞానం మరియు సున్నితత్వంతో ముందుకు తీసుకువెళ్తున్నారు. డాక్టర్ ప్రతిభా నారాయణ్ ప్రకారం, గత దశాబ్దంలో గైనకాలజీ రంగంలో సౌందర్య చికిత్సల అభివృద్ధి అద్భుతంగా జరిగింది. అయితే ఈ పరిణామాలను కేవలం సౌందర్య పరంగా కాకుండా, మహిళల మొత్తం లైంగిక ఆరోగ్యం మెరుగుపరచడం కోసం సమగ్రమైన ఆసుపత్రి వాతావరణంలో అందించాల్సిన అవసరం పుట్టింది. ఆధునిక మహిళలకు శాస్త్ర విజ్ఞానంతో సహా స్వీయ సంరక్షణను సులభతరం చేయడం ఈ విభాగం ముఖ్య ఉద్దేశ్యం.

9ఎం హాస్పిటల్ ఈ విభాగంలో అందించే ముఖ్యమైన చికిత్సల్లో వజినల్ రెజువెనేషన్ కోసం రేడియోఫ్రీక్వెన్సీ, లేజర్, జెట్ ప్లాస్మా థెరపీలు, కణజాల మరమ్మత్తు కోసం పి ఆర్ పి థెరపీ, మూత్రం కట్టుకోలేని సమస్యకు ఆధునిక శస్త్రచికిత్సలేని పరిష్కారాలు, పెరినియల్ స్కార్ మరియు ప్రసవానంతర చర్మ సమస్యల చికిత్సలు, లేబియల్ మరియు వల్వర్ సౌందర్య మెరుగుదలలు, జి-స్పాట్ యాంప్లిఫికేషన్, లైపోసక్షన్, లిపోలిసిస్, హైల్యూరోనిక్ యాసిడ్ ఫిల్లర్లు, ఆటోలోగస్ ఫ్యాట్ ట్రాన్స్‌ఫర్, మోన్స్‌ప్లాస్టీ తదితర పద్ధతులు ఉన్నాయి. తాజాగా, నవజాత శిశువుల తల్లులకు ప్రసవానంతర సమస్యలు అధిగమించేందుకు "న్యూమామ్‌మీ" ప్రోగ్రామ్‌ను కూడా ప్రారంభించారు. అంకుర, 9ఎం హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ ప్రసాద్ ఉన్నం మాట్లాడుతూ, లైంగిక ఆరోగ్య సమస్యలపై ఉన్న అపోహల వల్ల మహిళలు మాట్లాడకపోవడం బాధాకరం. ఆ నిశ్శబ్దాన్ని తొలగించి, మహిళలకు వినిపించే, గౌరవప్రదమైన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన పరిసరాలను అందించడం మా ప్రధాన లక్ష్యం అని చెప్పారు. 9ఎం హాస్పిటల్, తృతీయ ఆరోగ్య సంరక్షణ వాతావరణంలో మహిళల ఇంటిమేట్ ఆరోగ్యానికి సంబంధించి గోప్యత, భద్రతకు అత్యున్నత ప్రమాణాలను అమలు చేస్తోంది. ఇది స్వతంత్ర క్లినిక్‌లతో పోలిస్తే గణనీయమైన మెరుగుదలను, సాధారణ కాస్మెటిక్ క్లినిక్‌ల కంటే ప్రత్యేకతను అందిస్తుంది. భారతదేశం అంతటా లక్షలాది మంది మహిళలు ఈ విభాగం ద్వారా శ్రేయస్సుతో కూడిన ఆరోగ్య సేవలను పొందగలరని అంచనా. లైంగిక ఆరోగ్యంపై నిలకడైన మౌనం విరమించి, ప్రతి మహిళకు స్వస్థత కలిగించే, గౌరవప్రదమైన వాతావరణం ఏర్పాటు చేస్తూ, 9ఎం హాస్పిటల్ సమగ్రమైన, సానుభూతితో కూడిన సేవలందించేందుకు సిద్ధమవుతోంది. మహిళలు తమ గౌరవం, శ్రేయస్సు కోసం ఈ అవకాశాన్ని స్వీకరించి, తమను తాము పునరుజ్జీవింపజేయాలని సూచిస్తోంది.

## 9 నెలల చిన్నారికి అపోలో హాస్పిటల్స్‌లో కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స,



హైదరాబాద్, మేజర్ న్యూస్: దక్షిణ అమెరికాలోని గయానాలో జన్మించిన 9 నెలల లవణ్య అనే శిశువు, ఇటీవల హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్‌లో శబ్దజ్ఞాన (కోక్లియర్ ఇంప్లాంట్)శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేశారు.ఈ శస్త్రచికిత్సను సొసైటీ టు ఏయిడ్ ది హియరింగ్ ఇంపైర్డ్, శ్రీ సత్యసాయి సంస్థ సహకారంతో నిర్వహించారు. గయానాలోని భారతీయ మూలాలైన దివేక ధన్రాజ్ సతీష్ సకిష్ణు దంపతులకు 2023 ఆగస్టు 7న జన్మించిన లవణ్య,శబ్దాలకు స్పందించ లేకపోయింది.గయానా లోని వైద్య సదుపాయాల కొరత కారణంగా శిశువుకు అవసరమైన శస్త్రచికిత్స అందుబాటు లో రాలేదు. మెరుగైన వైద్యం కోసం బ్రెజిల్, వెనిజులా ,అమెరికా, కెనడా దేశాల్లో శరణు పొందినప్పటికీ, ఆర్థిక కారణాల వల్ల చికిత్స సాధ్యపడలేదు. లవణ్యకు 'కోక్లియర్ హైపోప్లాసియా ' ఎడమ చెవిలో అసాధారణ కోక్లియా నిర్మాణం ఉన్నట్లు స్కానింగ్‌లో తేలడంతో,అంతర్జాతీయ వైద్య కేంద్రాలు శస్త్రచికిత్సకు నిరాకరించాయని తెలిపారు .సత్యసాయి సంస్థ ద్వారా షాహీ హైదరాబాద్ అపోలో హాస్పిటల్స్‌ను సంప్రదించగా, శిశువుకు అంగీకరించారు.మే 17న అపోలో ఈఎన్టి విభాగాధిపతి డా. ఈ.సి. వినయ్ కుమార్, సీనియర్ కంట్సల్టెంట్ డా. కె. రాంబాబు,డా. జస్విందర్ సింగ్ సలూజా,ఇంప్లాంటేషన్ ఆడియాలజిస్ట్ డా.ఐ.శ్రీకాంత్ నేతృత్వంలో శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. ఈ బృందం ఇప్పటికే 2,700 కంటే ఎక్కువ కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు నిర్వహించి, 30 ఏళ్లకు పైగా అనుభవం కలిగి ఉంది. ఈ శస్త్రచికిత్సలు, శ్రవణ లోపంతో బాధపడుతున్న చిన్నారులకు నూతన జీవితం అందించాయి. "ప్రతి శిశువుకూ శబ్ద ప్రపంచాన్ని అనుభవించే హక్కు ఉంది. లవణ్యకు మనదైన చిన్న సహాయం చేయడం మాకు గర్వకారణం, అని డా. వినయ్ కుమార్ తెలిపారు. అపోలో హాస్పిటల్స్ తెలంగాణ ప్రాంత సీఈఓ తేజేశ్వి రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "బేబీ లావణ్య శస్త్రచికిత్స విజయవంతం కావడంతో లవణ్య శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్యంగా కోలుకుంటుందని ఆమె మాటల ప్రపంచంలో అడుగులు వేయడానికి సిద్ధమ వుతుందని అయన తెలిపారు. ఈ శస్త్రచికిత్స ద్వారా,విదేశీ రోగులకు కూడా అత్యాధునిక వైద్య సేవలు అం దించడం మా గర్వంగా భావిస్తున్నాము. ఇది మా ఆసుపత్రి అంతర్జాతీయ స్థాయి వైద్య నైపుణ్యానికి నిదర్శనం."అని తెలిపారు.



2025 మిస్ వరల్డ్ సుచాత చువాంగ్రీ ని సత్కరించేందుకు తెలంగాణ గవర్నర్ మహెూన్నతుడు జిష్ణు దేవ్ వర్మ జీ రాజ్ భవన్‌లో నిర్వహించిన హై టీ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం నాకు గౌరవంగా అనిపించిందని ప్రముఖ వైద్యులు డా. దశరథరామ్ అన్నారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్

## హుడా కాలనీ నూతన కమిటిని సత్కరించిన చింతల రవికుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని హుడా కాలనీ నూతన కమిటితో పాటు, శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నూతన కమిటి సభ్యులను వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా సత్కరించారు.

## నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా గుట్టు రట్టు







శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 03) : విదేశాల్లో చదివేందుకు నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ లు తయారు చేస్తున్న ఇద్దరు నిందితులను శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాతోజు అశోక్ మెసేజింగ్ డైరెక్టర్ ఆఫ్ ధనలక్ష్మి ఓవర్సీస్ కన్సల్టెన్సీ లిమిటెడ్ (అబ్రాడ్ కన్సల్టెన్సీ) ఫకీరు గోపాల్ రెడ్డి అనే ఇద్దరు పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టిన తర్వాత హైదరాబాద్ లోని బి.ఎన్.రెడ్డి నగర్ హస్తినాపూర్ లో తనిఖీలు చేసిన పోలీసులు నిందితుల వద్ద నుండి మధురై కామరాజ్ యూనివర్సిటీ కి చెందిన 13 నకిలీ మెమోలు, ఉస్మానియా యూనివర్సిటీ పేరుతో ఉన్న నాలుగు నకిలీ మార్కుల ధ్రువపత్రాలు. పది లక్షల రూపాయలు 12 ఐ ఫోన్లు, రెండు రెడ్మి ఫోన్లు, లెనోవా లాప్టాప్, ఆపిల్ లాప్టాప్, స్టాంపులు వివిధ రకాల దేశాల స్టాంపులు స్వాధీనం చేసుకున్నారు. కతోజు అశోక్ పంకూరు గోపాల్ రెడ్డి ఇద్దరినీ అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# రైతుల వద్దకే రెవెన్యూ సదస్సులు

**- తూం పల్లి లో రెవెన్యూ సదస్సు - సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:4): మండల పరిధిలోని తూమ్ పల్లి లో మంగళ వారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో జరిగింది. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలనా యంత్రాంగం ధరణి తో అనేక భుసమస్యలు వచ్చాయని ఆయన తెలిపారు. రైతులు కోర్టుల చుట్టూ తిరుగువార నీ వారి కష్టాలు ప్రస్తుతం ఈ భూ భారతి చట్టం ద్వారా అందరి రైతుల కష్టాలు తిరుతవని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ రోజు నుండి 20. వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు లు జరుగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ చిట్టెం దామోదర్ రెడ్డి, కే కే. కృష్ణ, సాదిక్. తహసీల్దార్ జగదీశ్వర్. బోయ రామచంద్రయ్య. యాదయ్య. రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు ప్రజా వ్యతిరేక పాలన : శ్రీకాంత్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లని కనీసం 12 గంటలు గడవకముందే అధికారులతో చెప్పి తొలగించి వేయడం అంటే కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదు ,తెలంగాణ ప్రజల వ్యతిరేక పాలన అని సి%శీ%దం శ్రీకాంత్ తీవ్రంగా ఆక్షేపించారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు ఫ్లెక్సీలు వారాల తరబడి ఉన్నా తీయకుండా ఉన్నారని, కానీ ఇప్పుడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించడం దుర్మార్గమని అన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 03) : తెలంగాణ రాష్ట్రంలో గడిచిన ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు అన్నారు. మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం డివిజన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య జిల్లాలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లోనే కొనసాగుతోందని, కొన్ని ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చినా జిల్లా వ్యాప్తంగా ఇవ్వాల్సి ఉందన్నారు. జర్నలిస్టులో ఇళ్ల స్థలాలతో పాటు ఇతరేతర ప్రధాన సమస్యలన్నింటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కాలపరిమితి విషయంతో పాటు విధివిధానాల రూపకల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పెద్ద పత్రికలను తేడా లేకుండా జర్నలిస్టులందరికీ అక్రిడియేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ కార్డులను అందజేయాలని తెలిపారు. జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీని వర్తింపజేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందని, పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి జర్నలిస్టులందరికీ ఫీజు రాయితీ లెటర్లు అందజేయాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. జర్నలిస్టు సంక్షేమమే కేంద్రంగా ప్రస్తుత అకాడమీ పెద్దలు పనిచేయాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక.......

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా సిలివేరు యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా పల్నాటి జగన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పంది శ్రీను, జుబ్బూరి కుమార్, గుండె మోని శివకుమార్, సహాయ కార్యదర్శులుగా ఎర్ర లింగం, నలపరాజు సైదులు, కోశాధికారిగా ఆలంపల్లి రవీందర్, ప్రచార కమిటీ సభ్యులుగా కందుకూరి నగేష్ ఎన్నికయ్యారు. త్వరలో జరుగుతున్న జిల్లా కమిటీకి ఇబ్రహీంపట్నం ప్రాంతం నుంచి పంది వెంకటేష్ పంది క్రాంతి కుమార్, దుబ్బాక యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జోగు శ్రీనివాసులు ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ప్రతిపాదించింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ సీనియర్ నాయకులు చిలువేరు సురేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# ఎంపిక చేసిన రైతులకు వరి మూల విత్తనాల పంపిణీ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 03): మాడ్గుల రైతువేదికలో మంగళవారం మండల వ్యవసాయశాఖాధికారిణి అరుణకుమారి క్వాలిటి సీడ్ ఇన్ ఎర్వీ విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయవిశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ సమీర్ హాజరై మండలంలో ఎంపిక చేసిన రైతులకు వరి మూలవిత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలలోని వివిధ రెవెన్యూ గ్రామాలలో వరి సాగు చేస్తున్న రైతులను ఎంపిక చేసుకుని వారికి వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా వరి మూల విత్తనాన్ని అందజేయడం జరుగుతున్నట్లు మండల వ్యవసాయాధికారి అరుణకుమారి తెలిపారు. మూల విత్తనాన్ని రైతులు అన్ని సస్యరక్షణ చర్యలు చేపట్టి, సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతులు పాటించి వచ్చిన విత్తనాన్ని గ్రామంలోని మిగతా రైతులకు అందజేసే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్‌నాయక్,జ్యోత్స్న, ప్రసన్న, ప్రియాంక, నవ్య ,భార్గవి, వివిధ గ్రామాలకు చెందిన రైతులు సురమల్ల సత్తయ్య, వంగూరు గోవర్ధన్ రెడ్డి, ఆమనగంటి పర్వత్‌రెడ్డి, యాదయ్య, దేరంగుల దేవేందర్, దేవరకొండ శ్రీనివాస్, ప్రవీణ్ ,సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారమైన రైతులకు ప్రొసీడింగ్లు అందజేసిన ఎమ్మెల్యే

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి... తాసిల్దార్ గౌతం కుమార్



మొయినాబాద్ మేజర్ న్యూస్( జూన్ 3 ) ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు మంగళవారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి కార్యక్రమంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ అధికారులకు వివరిస్తే రెవెన్యూ అధికారులు వెంటనే వాటిని పరిష్కారం చూపిస్తారని ఆయన అన్నారు ఈరోజు రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించిన ఫిర్యాదుదారులకు ప్రొసిడింగ్లు ఆయన అందజేశారు రెవెన్యూ సదస్సులో ఈరోజు 84 దరఖాస్తులు వచ్చాయి వాటిలో కొన్నింటికి అక్కడే పరిష్కరించారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్ ఏవో అనురాధ సీనియర్ అసిస్టెంట్ సురేందర్ పి ఎస్ సి ఎస్ సి మాజీ చైర్మన్ యాదయ్య మాజీ సర్పంచ్ ప్రవీణ్ నాయకులు బాలరాజ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు

పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 03):రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో జల్ పల్లి మున్సిపాలిటీ అధికారులు పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణతో కలిసి మంగళవారం రోడ్డుపై పేరుకుపోయిన చెత్తను తొలగించి, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై చెత్తను వేయకుండా చెత్త ఆటో ట్రాలీలోని వేయాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవానుగ్రహం కలిగి ఉండాలి: వై అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 03):ప్రతి ఒక్కరు దైవానుగ్రహం కలిగి భగవంతుని ఆశీస్సులు పొందాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టి పి సి సి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్ పేట్ మున్సిపాలిటీ, బాలాపూర్ లోని శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి అమ్మవారిని మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అమరేందర్ రెడ్డి. శ్రీ బీరప్ప పండుగను ఘనంగా జరుపుకున్న బాలాపూర్ కురుమ సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ పూజారి అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు స్వామి,అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు దైవానుగ్రహం కలిగి ఉండి శ్రీ బీరప్ప స్వామి, దేవి అమ్మవార్లను ప్రార్థిస్తే వారి అనుగ్రహంతో అందరికీ అన్ని శుభాలు కలుగుతాయని అన్నారు.

## మైసిగండిలో పూలు, పూజాసామాగ్రి విక్రయించుకునే హక్కుకు వేలం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 03): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ ఆవరణలో మంగళవారం ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోలి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో ఆలయం ఎదుట పూలు, పూజా సామాగ్రి విక్రయించుకునే హక్కుతో పాటు శాక్తేయమొక్కుబడుల రశీదు రుసు వసూలు హక్కుకు వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10గ్టలకు ప్రారంభమైన ఈ బహిరంగ వేలం కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి ప్రవీణ్ హాజరై వేలం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈసందర్భంగా మైసిగండికి చెందిన ఎం. రాజేష్ 15లక్షల68వేల రూపాయలకు పూలు, పూజా సామాగ్రి విక్రయించుకునే హక్కును వేలంలో దక్కించుకోగా శాక్తేయ మొక్కుబడుల రశీదు రుసుము వసూలు హక్కుకు వేలంపాటలో పాల్గొన్నవారి నుండి సరైన ధర రానందున ఈ వేలాన్ని వాయిదా వేస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారిణి స్నేహలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి భాస్కర్,, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, ఉద్యోగులు బి. చంద్రయ్య, క్రిష్ణ రాములు, శ్రీనివాసులు, శ్రీరాములు గౌడ్, అమ్రు నాయక్, శ్రీనివాసులు, గణేష్ గౌడ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు .